

నేటి నుంచి కార్మెల్ మాత **మహోత్సవాలు**

- మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహణ
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం: ఫాతిమా మర్రెడ్డి

నేడు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి రాక

బాల శాస్త్రవేత్తలను **ఇన్‌స్పైర్ చేద్దాం!**

- 2025-26 ఇన్‌స్పైర్ మనక్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం
- ఆన్‌లైన్ నమోదుతో ప్రాజెక్ట్ నమూనాల ఎంపిక
- సెప్టెంబరు 15 వరకు గడువు
- ఎంపికైన ప్రతి ప్రాజెక్ట్‌కు రూ.10 వేల పోత్సాహం
- జాతీయ స్థాయిలో రాణిస్తే.. మరెన్నో ప్రయోజనాలు
- తరగతి గదిలోనే పరిశోధనలకు పునాది

చిరుమామిళ్ళల్లో రేషన్ బియ్యం పట్టివేత

క్రీడా గాయాలకు.. ఆర్థోస్కోపీతో చక్కటి పరిష్కారం

- ప్రముఖ సర్జన్ శివకుమార్ మామిళ్లపల్లి

6

రుణ పరిమితి పెంపు



సాగు వ్యయం పెరిగిపోతోంది. కూలి నుంచి విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వరకు ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. వ్యవసాయ రుణాలు ఖర్చులకు అనుగుణంగా లేవు. అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో రుణ పరిమితి పెంచాలని రైతులు అభ్యర్థిస్తున్నారు. వారి వినతులపై స్పందించిన ప్రభుత్వం రుణ పరిమితి ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్, రబీ రెండు సీజన్లకు పంటల వారీగా రుణాలను నిర్ణయిస్తూ బ్యాంకర్లకు ప్రభుత్వం దిశా నిర్దేశం చేసింది. తమ గోడు పాలకులు పట్టించుకుని రుణాల పెంపుదలతో అప్పుల తిప్పలు తప్పాయని అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


- ఖరీఫ్, రబీ సీజన్లకు వర్తింపు
- రైతుల అభ్యర్థనకు ప్రభుత్వం స్పందన
- పంటల వారీగా రుణాలపై బ్యాంకర్ల ఆదేశాలు
- అప్పుల బాధలు తప్పాయని అన్నదాతల ఆనందం

(తెనాలి, ఆంధ్రజ్యోతి)

ఖరీఫ్ సమీపించిన తరుణంలో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో బ్యాంకులు వార్షిక పద్దును ప్రకటించాయి. అయితే రుణ పరిమితి పెంచితే తమకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు అభ్యర్థించగా ప్రభుత్వం వారి గోడు ఆలకించి ఈ ఆర్థిక సంవత్సరంలో సేద్యానికి అందించే రుణాల విషయంలో పరిమితి పెంచింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంపు నిర్ణయం ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో వర్తింప చేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను బ్యాంకులతో పాటు సహకార సంఘాలు కూడా పాటించాలని ప్రభుత్వం సూచించింది. వరికి సంబంధించి ఎకరా సాగుకు రుణ పరిమితి 46,000 ఉండగా దానిని ఖరీఫ్‌లో 52,000, రబీలో 55,000 వరకు పెంచింది. దీంతో పెట్టుబడి ఖర్చుల్లో సగటున రూ.7000 వరకు రుణం పెరగనున్నది. బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో నాలుగు లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. వర్ష ఆధారిత పొలాల్లో పత్తి విషయంలో గత ఆర్థిక సంవత్సరం రూ.46,000లు ఉండగా, దానిని రూ.51,000కు పెంచుతూ ప్రభుత్వ సూచన మేరకు బ్యాంకులు నిర్ణయం తీసుకున్నాయి. మిర్చి సాగుకు రుణ పరిమితి పెంపు నిర్ణయంతో దాదాపు లక్షన్నర మంది రైతులకు మూడు జిల్లాల పరిధిలో మేలు జరగనున్నది. ఉద్యాన పంటల సాగుకు కూడా రుణ పరిమితి పెంచారు. మొక్కజొన్న, కంది, శనగ, మినుము ఇలా దాదాపు ప్రతీ పంటకు రుణ పరిమితి పెంపు నిర్ణయంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పంట(ఎకరా)	గతం	ప్రస్తుతం
• వరి	46,000	52,000
• పత్తి	48,000	55,000
• పత్తి(వర్షాధారం)	46,000	51,000
• మిర్చి	1,50,000	1,75,000
• పచ్చిమిర్చి	90,000	1,10,000
• అరటి	99,000	1,10,000

కొర్రీలు వద్దు.. ఉదారంగా వ్యవహరించాలి



వార్షిక పద్దులో వ్యవసాయానికి కేటాయించిన రుణాలలో ప్రతి పైసా రైతులకు చేరాలని బ్యాంకర్లకు ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. వ్యవసాయ రుణాల విషయంలో రకరకాల నిబంధనలతో కొర్రీలు వేసే కార్యక్రమాలకు స్వస్తి పలకాలని, సాధ్యమైనంత వరకు ఉదారంగా వ్యవహరించి రైతుల ప్రయోజనాలు కాపాడాలని సూచించింది. రుణాల పెంపు లేకపోగా సర్దుబాటుతోనే గతంలో ముగించేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి ఉండడానికి వీల్లేదని ప్రభుత్వం బ్యాంకులకు సూచించింది.



పోలేరమ్మకు బోనాలు, సారె తీసుకు వస్తున్న మహిళలు

మంగళగిరిలో బోనమెత్తిన మహిళలు
మనసారా.. మన సారె

మంగళగిరి సిటీ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మంగళగిరిలో ఆదివారం 2025 మంది మహిళలు ప్రదర్శనగా తలపై బోనాలతో ఎరుపు రంగు చీరలు ధరించి భక్తిప్రపత్తులతో బోనాల ఉత్సవం నిర్వహించారు. వాసవి పరివార్, రాజ్యలక్ష్మీ ఆవోపా, వాసవి క్లబ్ వనిత, రాజ్యలక్ష్మీ అమ్మవారి భక్త సమాజం, ఏపీ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం, వామ్, రచ్చబండ ఫ్రెండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో మన అమ్మకు మన సారె.. మనసారా కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం నుంచి పోలేరమ్మ ఆలయం వరకు మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, గాజులు, పండ్లు, ఫలహారాలను సమర్పించారు. తొలుత బోనాల ఉత్సవాన్ని నృసింహాలయ కార్యనిర్వహణాధికారి సునీల్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాదంశెట్టి సుజాత, మాజేటి కుమారి, పొట్టి మల్లేశ్వరి, గాదంశెట్టి రామకృష్ణ, దేవతి భగవన్నారాయణ, సంకా బాలాజీగుప్తా, మద్దుల ప్రసాద్, మాజేటి గోపాలకృష్ణ, వనమా కిరణ్, సంకా అనిల్, కోట శ్రీనివాసరావు, చీదెళ్ల వాసు, పసుమర్తి మురళి, కొప్పురావూరి రజని, ఆకుల రూపవాణి పాల్గొన్నారు.

కట్టిపడేసిన కూచిపూడి



గుంటూరు(తూర్పు), జూలై 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆదివారం ప్రదర్శించిన నృత్యకిన్నెర, హైదరాబాద్ వారి కూచిపూడి నృత్యం ప్రేక్షకులను కట్టిపడేసింది. వినరో భాగ్యము విష్ణుకథతో ప్రారంభించి శ్రీమన్నారాయణ, నారాయణతే నమో నమో పలు కీర్తనలకు గురు డాక్టర్ మద్దాలి ఉషాగాయత్రి శిష్యబృందం యశస్వినిశ్రీ, శ్రద్ధ వారణాసి, సహస్ర, చెరిష్య, కార్తీక, ప్రణీత, చాతుర్యశ్రీలు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి అలరించారు.

కార్మికుల సమ్మె..
నిలిచిన నీటి సరఫరా

గుంటూరు కార్పొరేషన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె ప్రారంభమైన తొలి రోజు ఆదివారం ఆ ప్రభావం గుంటూరు నగరంలో నీటి సరఫరాపై పడింది. నగర పాలక సంస్థకు చెందిన ఉండవల్లి, మంగళగిరి, సంగంజాగర్లమూడి, తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ కార్మికులు సమ్మెలోకి



తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్ ఎదుట ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

వెళ్లారు. దీంతో గుంటూరు నగరంలో తాగునీటి సరఫరా నిలిచింది. సీఐటీ యూ అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ఆదివారం నుంచి ప్రారంభమైంది. తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ ఎదుట కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సమ్మె గురించి నెల క్రితం నోటీసు ఇచ్చినా స్పందించని మంత్రి శనివారం ప్రకటన చేస్తూ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నా అందులో స్పష్టత లేదన్నారు. ప్రభుత్వమే కార్మికులను సమ్మెలోకి దించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీవో 36 ప్రకారం వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షుడు పూనేపల్లి శ్రీనివాసరావు, నాయకులు పూర్ణచంద్రరావు, యాసిర్ ఖాన్, బాలకృష్ణ, రవి,జాని, నాగరాజు,మహేష్, సురేష్ పాల్గొన్నారు.

15 మందికి కమిషనర్ నోటీసులు

అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం, వాటర్ వర్క్స్‌లో సెలవు పెట్టారని తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్‌లో పని చేస్తున్న 15 మంది ఆప్కాస్ సిబ్బందికి కమిషనర్ పులి శ్రీనివాసులు షోకాజ్ నోటీసులు ఇచ్చారు.సోమవారం విధులకు హాజరు కాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని నోటీసులో హెచ్చరించారు. కార్మికుల సమ్మెతో వాటర్ వర్క్స్‌లో అంతరాయం ఏర్పడి నగరంలో కొన్ని ప్రాంతాల్లో పాక్షికంగా నీటి సరఫరాకు అంతరాయం కలిగిందన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు



తెనాలి రూరల్, జూలై13 (ఆంధ్రజ్యోతి): గంజాయికి బానిసలై.. దానినే వ్యాపారంగా మార్చుకున్న ముఠాను రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం రూరల్ కార్యాలయంలో సీఐ ఉమేష్, ఎస్ఐ ఆనంద్ విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. తెనాలి మండలం కఠెవరం గ్రామానికి చెందిన ముక్కాల ప్రకాశరావు, పెదరావూరు గ్రామానికి చెందిన దర్శి ప్రదీప్‌కుమార్, చినపరిమికి చెందిన నలిగల శివనాగరాజు, తెనాలికి చెందిన మెరుగుమాల ప్రశాంత్ కిరణ్ నలుగురూ వ్యసనాలకు బానిసలయ్యారని తెలిపారు. ఈ క్రమంలోనే విజయవాడకు చెందిన ఇమ్మానుయేలు అనే వ్యక్తిని పరిచయం చేసుకుని.. అతడి నుంచి గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. అందులో కొంత సేవిస్తూ మిగిలిన దానిని చిన్న ప్యాకెట్లలో తెనాలి, పరిసర గ్రామాలు, విజయవాడ, గుంటూరు వంటి ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. జగ్గడిగుంటపాలెం సమీపంలోని టిడ్కో గృహ సముదాయాల వద్ద గంజాయి విక్రయిస్తున్నారని పోలీసులకు సమాచారం అందడంతో దాడులు జరిపామన్నారు. నలుగురినీ అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 10 వేలు విలువ జేసే కేజీ 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులపై కేసు నమోదు చేశామని, వీరిలో మెరుగు మాల ప్రశాంత్ కిరణ్‌పై త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటు ఉందని ముక్కాల ప్రకాశరావుపై విశాఖ, రాజమహేంద్రవరం జిల్లాల్లో గంజాయి కేసులు ఉన్నాయని వివరించారు.

రైతుల అభ్యున్నతే
ప్రభుత్వ ధ్యేయం

- మంచిని చూసి ఓర్వలేక వైసీపీ విషప్రచారం
- వ్యవసాయ యంత్రాల పంపిణీలో మంత్రి మనోహర్

తెనాలి రూరల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలందరి సంక్షేమంతో పాటు రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను రైతులకు ఆదివారం స్థానిక వ్యవసాయమార్కెట్ యార్డులో మంత్రి పంపిణీ చేశారు. 33 మంది రైతులకు డ్రోన్లు, నాగళ్లు, రోటామీటర్లు, త్రైవాన్ పాస్‌పేయర్లు సుమారు రూ.4,87,060 సబ్సిడీతో కూడిన ఇతర యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు మంచి చేయకపోగా కూటమి ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక విష ప్రచారానికి తెరలేపిందన్నారు. సాగు ప్రారంభం నాటికి కనీసం కాల్వల పూడికలకు కూడా నోచుకోని దుస్థితి గత ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొన్నారన్నారు. గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి తేమ శాతం అంటూ ముడిపెట్టి దళారులను ఆశ్రయించి అమ్ముకునే దారుణమైన పరిస్థితికి రైతులను గత పాలకులు దిగజార్చారని ఆరోపించారు. వ్యవసాయం దండగంటూ క్రాప్ హాలీడే ప్రకటించే పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చిందని గుర్తుచేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండిస్తేనే దేశంలో ప్రతి ఒక్కరూ కడుపునిండా ఆహారం తీసుకోగలరని కూటమి ప్రభుత్వం అన్నదాతలకు పెద్దపీట వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం పంటలు చేతికి వచ్చే సమయానికి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరించి సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు. ఖరీఫ్ సాగు ప్రారంభంలో రైతులకు అవసరమైన వ్యవసాయ యాంత్రాలను సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకునేలా ఖరీదైన డ్రోన్లను సైతం అందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయమార్కెట్ యార్డులో రాజకీయ మీటింగ్‌లకు తావులేకుండా పూర్తి స్థాయిలో రైతులకు మంచి జరిగేలా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఐతా నాగేశ్వరరావు, మార్కెటింగ్ జేడీ ఎస్.శ్రీనివాసరావు, ఏడీ రాజకుమారి, ఏవో సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సబ్సిడీ యంత్రాల పంపిణీలో మంత్రి మనోహర్

పింఛన్ పునరుద్ధరణ



- భూమిలేని అమరావతి పేదలకు తీపికబురు
- వైసీపీ ప్రభుత్వంలో రద్దుతో ఆర్థిక ఇబ్బందులు
- బాధితుల వినతితో 1575 కుటుంబాలకు కొనసాగింపు

గుంటూరు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో భూములు లేని పేదలకు కూటమి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. గత వైసీపీ ప్రభుత్వం నిలిపేసిన పింఛన్‌ను పునరుద్ధరించాలని ఏపీసీఆర్‌డీఏ నిర్ణయించింది. రాజధాని అమరావతి నిర్మాణానికి గత టీడీపీ ప్రభుత్వంలో రైతులు భూములు ఇచ్చారు. ఆయా భూముల్లో పనులతో జీవనం సాగిస్తున్న కూలీలు ఉపాధి కోల్పోయారు. రైతులకు కౌలు వస్తుండగా కూలీల జీవనం కనాకష్టంగా మారడంతో అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రత్యేకంగా పింఛన్ మంజూరు చేసింది. అయితే వైసీపీ ప్రభుత్వం ఆ పింఛన్‌ను రద్దు చేసింది. దీంతో ఆయా కుటుంబాలు గత కొన్నేళ్లుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి బాధితులు, స్థానిక ప్రజాప్రతినిధులు నివేదించడంతో మొత్తం 1575 కుటుంబాలకు గతంలో ఇచ్చినట్లుగా ప్రోత్సాహకాలను కొనసాగించేందుకు సీఆర్‌డీఏకు ప్రభుత్వం అనుమతించింది. దీంతో వారందరూ గతంలో కోల్పోయిన పింఛన్‌ని త్వరలో పొందనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయంపై రాజధాని పేదల్లో హర్షం వ్యక్తమౌతోంది.



అప్పట్లో సర్వే ఆధారంగా పింఛన్లు

అమరావతి రాజధాని భూసమీకరణ సమయంలో సోషల్ ఇంపాక్ట్ సర్వే జరిగింది. అప్పట్లో 21,643 కుటుంబాలు భూమిలేని పేదలుగా గుర్తించారు. వారికి పదేళ్ల రూ.2,500 చొప్పున పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు ప్రతీనెలా బడ్జెట్ విడుదల చేస్తూ వచ్చింది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిక్స్ స్టెప్ వాలిడేషన్‌ని అమలు చేసింది. దాం తో 4422 మంది పింఛన్లు కోల్పోయారు. ఆ తర్వాత కొంతమంది తిరిగి అర్హత పొందారు. అయితే ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారన్న కారణంగా 1575 మందికి తిరస్కరించారు. వీటిల్లో సిక్స్ స్టెప్ వాలిడేషన్‌లో 471, స్థానికంగా ఉపాధి పొందుతున్నారని 955, ఇతర కారణాలతో 149 మంది పింఛన్లను పునరుద్ధరించలేదు. వీరికి ఇప్పుడు పింఛన్ కొనసాగించాల్సిందిగా సీఆర్‌డీఏ కమిషనర్ కు అధికారాలు కల్పిస్తూ మున్సిపల్ పరి పాలన శాఖ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.

కాటూరి చెరువులో మట్టి దందా

ప్రత్తిపాడు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): గొట్టిపాడు కాటూరి చెరువులో మట్టి దందా యథేచ్ఛగా సాగుతోంది. అక్రమార్కులకు అధికార పార్టీ నాయకుల అండతో అధికారులు అక్రమ తవ్వకాల గురించి పట్టించుకోవడంలేదు. దీంతో కొన్ని రోజులుగా విచ్చల విడిగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. అబ్బినేనిగుంటపాలెం నుంచి గొట్టిపాడు వెళ్లే మార్గంలోని చెరువులో నిత్యం వందల ట్రాక్టర్లలో మట్టి తరలిపోతోంది. చెరువు ప్రదేశంలో ట్రాక్టర్లు బారులు తీరినా పోలీసులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదు. మట్టి తవ్వకాలపై గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదులు చేసినా ఆపే ప్రయత్నం చేయలేదు. కొన్ని రోజుల క్రితం ప్రత్తిపాడులోని రామవాగులో అక్రమ మట్టి తవ్వకాలు జరిగాయి. అలాగే కోండ్రుపాడు వద్ద నిరంతరం మట్టి తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి. కొందరు నాయకులు ఎటువంటి అనుమతు లు తీసుకోకుండా మండలంలో మట్టి తవ్వకాలతో జేబులు నింపుకుంటున్నారు.

తవ్వకాలకు అనుమతులు లేవు

గొట్టిపాడులో మట్టి తవ్వకాలకు అనుమతులు లేవని తహసీల్దార్ కరుణకుమార్ తెలిపారు. ఎవరైనా అనుమతి లేకుండా మట్టి తవ్వకాలు జరుపుతుంటే పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.



కాటూరి చెరువులో జరుగుతున్న మట్టి తవ్వకాలు

క్రీడా గాయాలకు..
ఆర్థ్రోస్కోపీతో చక్కటి పరిష్కారం

● ప్రముఖ సర్జన్ శివకుమార్ మామిళ్లపల్లి
● గుంటూరులో ముగిసిన రాష్ట్రస్థాయి వర్క్‌షాప్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ రమణ యశస్వి, చిత్రంలో ప్రముఖ సర్జన్ శివకుమార్

గుంటూరు మెడికల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు అయ్యే తీవ్రమైన భుజం, మోకీలు గాయాలకు సమర్థవంతమైన ఆర్థ్రోస్కోపీ సర్జరీ అందించవచ్చని గుంటూరు ఆర్థ్రోస్కోపీ సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, ప్రముఖ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ శివకుమార్ మామిళ్లపల్లి తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి ఆర్థ్రోస్కోపీ సదస్సులో ఆయన ప్రసంగించారు. తొలుత ముఖ్య అతిథి గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి జ్యోతి ప్రజ్వలన గావించి, సదస్సును ప్రారంభించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితుల్లో లిగమెంట్ టేర్ వంటి గాయాలతో పాటు టెన్నిస్ ఎల్బో వంటి స్పోర్ట్స్ ఇంజ్యూరీస్‌కు ఆర్థ్రోస్కోపీ సర్జరీ ద్వారా చక్కటి పరిష్కారం లభిస్తుందని డాక్టర్ శివకుమార్ తెలిపారు. జాతీయ స్థాయిలో పేరుగాంచిన పలువురు వైద్య నిపుణులు ఈ సదస్సులో పాల్గొని లైవ్ సర్జరీలు నిర్వహించడమే కాకుండా వర్క్ షాప్ కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆర్థ్రోస్కోపీలో నూతన వైద్య చికిత్సలు, టెక్నిక్‌లను యువ వైద్యులకు వివరిస్తారని వెల్లడించారు. సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ గతంలో ఇటువంటి ఆర్థ్రోస్కోపీ కాన్ఫరెన్స్‌లు మెట్రోపొలిటన్ నగరాల్లో మాత్రమే జరిగేవన్నారు. ఇప్పుడు గుంటూరులో మొదటిసారిగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి డాక్టర్ గంటా చైతన్య మాట్లాడుతూ దేశంలో పలు ప్రాంతాలకు చెందిన ప్రముఖ ఆర్థ్రోస్కోపీ సర్జన్లు ఈ సదస్సుకు హాజరై యువ వైద్యులకు మెళకువలు నేర్పుతున్నట్లు తెలిపారు. గుంటూరుతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 180 మంది ఆర్థ్రోస్కోపీ/ఆర్థోపెడిక్ సర్జన్లు పాల్గొని, సర్జికల్ స్కిల్స్‌ని పెంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఆర్థ్రోస్కోపీ సీఎంఈ కార్యక్రమానికి రెండు సీఎంఈ క్రెడిట్ అవర్స్ కేటాయించింది.

నేడు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి రాక

గుంటూరు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్రరావు సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్‌కు చేరుకొని ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. ఈ సమీక్షకు ఆయా శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం ఆదివారం నాటికి 551.10 అడుగులు ఉంది. ఇది 212.20 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ 1650 క్యూసెక్కులు, మొత్తం అవుట్‌ఫ్లోగా 1650 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో 63,317 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

బాల శాస్త్రవేత్తలను ఇన్‌స్పైర్ చేద్దాం!

- 2025-26 ఇన్‌స్పైర్ మనక్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం
- ఆన్‌లైన్ నమోదుతో ప్రాజెక్ట్ నమూనాల ఎంపిక
- సెప్టెంబరు 15 వరకు గడువు
- ఎంపికైన ప్రతి ప్రాజెక్ట్‌కు రూ.10 వేల ప్రోత్సాహం
- జాతీయ స్థాయిలో రాణిస్తే..మరెన్నో ప్రయోజనాలు
- తరగతి గదిలోనే పరిశోధనలకు పునాది

నరసరావుపేట కల్చరల్, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఆడిటోరియంలోకి వెళ్లాం. అంతా చీకటిగా ఉంటుంది. ఖాళీ సీటు ఎక్కడుందో తెలియదు. ఈ సమస్యకు పరిష్కారంగా మహారాష్ట్రకు చెందిన నీరజ్ పసుపులే అనే విద్యార్థి ఒక ఇండికేటర్‌ను కనుక్కున్నాడు. ఈ ఇండికేటర్‌ను సీటుకు అ మర్చడంతో సులభంగా గుర్తించవచ్చు. వీధిలోని చెత్తకుండి నిండి పోయి పక్కన పడిన వ్యర్థాలతో అక్కడి వాతావరణం అపరిశుభ్రంగా మారుతుంది. డయ్యుడామన్‌కు చెందిన చిన్నారులు ప్రేమ్ అంకుష్, శివాని ఈ సమస్యకు పరిష్కారంగా ఒక పరికరాన్ని కనుగొన్నారు. కుండీలో చెత్త నిండగానే పరికరం సాయంతో చెత్త సేకరించే వాహనానికి తెలుస్తుంది. ఇలా నిత్య జీవితంలో ఎన్నో సమస్యలకు సులువైన పరిష్కారాలను చిన్నారుల నుంచి రాబట్టి వారిని భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం ఇన్‌స్పైర్ మనక్ అవార్డుల పేరుతో విద్యార్థులను పరిశోధనలపై మళ్లించేలా కార్యక్రమాన్ని చేపడుతోంది. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరానికి దరఖాస్తులను కోరుతోంది. దేశవ్యాప్తంగా 6 నుంచి 12 తరగతులు చదువుతున్న విద్యార్థుల నుంచి లక్ష ప్రాజెక్టులను ఎంపిక చేసి ఒక్కోదానికి రూ.10 వేల ప్రోత్సాహమందిస్తోంది. విద్యాశాఖ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కేజీబీవీ, ఆదర్శ, గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చు.

ప్రాజెక్టు ఎలా ఉండాలంటే..

తక్కువ ఖర్చులో పర్యావరణహితంగా ప్రాజెక్ట్ నమూనా ఉండాలి. ఎక్కువ మందికి ప్రయోజనకారిగా, సులభమైన నిర్వహణ విధానం, మెరుగైన పనితీరు కలిగి ఉండాలి. సృజనాత్మకతతో స్థానిక సమస్యలకు పరిష్కారం చూపాలి. తొలుత పాఠశాల స్థాయిలో ఐడియా కాంపిటీషన్ నిర్వహించాలి. ప్రతి తరగతి నుంచి ఉత్తమ ఆలోచనను ఎంపిక చేసి.. అందుకు తగ్గట్టుగా ప్రాజెక్టును రూపొందించుకోవాలి.

వెబ్‌సైటులో నమోదు ఇలా..

ముందుగా ఇన్‌స్పైర్ మనక్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. విద్యార్థి సమాచారంతో పాటు అతని బ్యాంకు అకౌంట్ వివరాలు, ఆధార్ నంబరు నమోదు చేయాలి. ఎంచుకున్న ప్రాజెక్టుపై 300 పదాల్లో సంక్షిప్తంగా వివరాలు అప్‌లోడ్ చేయాలి. ప్రాజెక్ట్ నమూనా ఎంపికైన ప్రతి విద్యార్థికి రూ.10 వేల ప్రోత్సాహకం ఇస్తారు. అక్కడి నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి ప్రదర్శనల్లో పాల్గొని.. జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన బాల శాస్త్రవేత్తలు తమ ప్రాజెక్టును మెరుగుపరుచుకునేందుకు శాస్త్ర, సాంకేతిక శాఖ మరో రూ.25వేల నిధులు అందిస్తుంది. జాతీయస్థాయిలో ఎంపికైన ప్రాజెక్టు నమూనాలు రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించే ప్రదర్శనలో ఉంచుతారు. అలాగే జపాన్ దేశం సందర్శించే అవకాశం లభిస్తుంది. ఎంపికైన ప్రాజెక్టుకు పేటెంట్ లభిస్తుంది. సెప్టెంబర్ 15వ తేదీతో ఆన్‌లైన్ నమోదు గడువు ముగుస్తుంది. ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారిని సంప్రదించవచ్చు.

విద్యార్థుల సృజనాత్మకతకు వేదిక
ఎల్.చంద్రకళ, డీఈవో, పల్నాడు



ఇన్‌స్పైర్ మనక్ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత ప్రదర్శనకు ఒక చక్కని వేదిక. ఈ పోటీల్లో విద్యార్థులందరూ పాల్గొనేలా సైన్సు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి. ప్రాథమిక పాఠశాల నుంచి 3, ఉన్నత పాఠశాలల నుంచి 5 ప్రాజెక్టులు తప్పని సరిగా నమోదు చేయాలి. జిల్లా నుంచి ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలి.

ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలి
ఎం.రాజశేఖర్, డీఎస్‌వో, పల్నాడు



విద్యార్థుల్లోని అంతర్గత సామర్థ్యాన్ని, సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇదో అద్భుత అవకాశం. ఉపాధ్యాయులు చొరవ తీసుకుని ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలి. బాల శాస్త్రవేత్తలను తీర్చిదిద్దాలి.

చిరుమామిళ్లలో రేషన్ బియ్యం పట్టివేత

నాదెండ్ల, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలో శనివారం రాత్రి సుమారు వంద బస్తాల్లో రేషన్ బియ్యాన్ని రెవెన్యూ శాఖ అధికారులు పట్టుకున్నారు. గ్రామంలోని శ్రీ వినాయక డ్వాక్రా మహిళా సంఘం పేరుతో పోతిరెడ్డి మల్లేశ్వరి షాపును నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన దగ్గుపూడి రామిరెడ్డి జాయింట్ కలెక్టర్‌కు రేషన్ బియ్యం నిల్వలపై ఫిర్యాదు చేశారు. జేసీ ఆదేశాల మేరకు ఆర్ఐ సంతోషికుమారి, వీఆర్వో ప్రేమ్‌రాజ్‌లు షాపును తనిఖీ చేశారు. రికార్డులో కంటే నిల్వ ఎక్కువగా ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఈ బియ్యాన్ని సివిల్ సప్లయిస్ అధికారులకు ఇస్తామని ఆర్ఐ తెలిపారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట జూలై 13 (ఆంధ్ర జ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో ఆ దివారం 15.40 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. 4,600 క్యూసెక్కుల పవర్ జనరేషన్ ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు లీకుల ద్వారా.. మొత్తం ఐదువేల క్యూసెక్కులు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.15 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	101, 109, 120
చికెన్ విత్ స్కిన్(కిలో)	194.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	205.00

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in,
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు : నం 1) శ్రీ తోట రమేష్ బాబు, తండ్రి తోట వెంకటేశ్వర్లు, డి.నం.2-81, 10వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట హెచ్/ఓ, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616, నం 2) శ్రీమతి తోట రమాదేవి, భర్త తోట రమేష్ బాబు, డి.నం.2-81, 10వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట హెచ్/ఓ, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616, నం 3) శ్రీ తోట వెంకట వృద్ధి, తండ్రి తోట రమేష్ బాబు, డి.నం.2-81, 10వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట హెచ్/ఓ, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616ల నుండి 03-05-2025 నుండి చార్జీ చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బ్యాంకుకు రావలిసిన ఏమేని ఇతర బకాయితో కలిపి 02-05-2025 నాటికి రూ. 1,47,90,322/- (రూపాయలు ఒక కోటి నలభై ఏడు లక్షల తొంభై వేల మూడు వందల ఇరవై రెండు మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి
(శ్రీమతి తోట రమాదేవి, భర్త తోట రమేష్ బాబుకు చెందిన ఆస్తి)
గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్-జిల్లా, చిలకలూరిపేట మునిసిపాలిటీలో గల బ్లాక్ నం.2 (డోర్ నం.2-81 దగ్గర) రీ-సర్వే డి.నం.162/2 పై పురుషోత్తపట్నం గ్రామ డి.నం.162లో స్థలం 527.97 చ.గ.ల విస్తీర్ణంలో భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: పావులూరి రాధాకృష్ణ మూర్తి, స్థలం-41 1/2 అడుగులు. దక్షిణం: తోట రవిబాబు స్థలం-110 అడుగులు. పశ్చిమం: నడవ స్థలం- 41 1/2 అడుగులు. ఉత్తరం: తోట రాజశేఖర్ స్థలం-119 అడుగులు.

రిజర్వు ధర: రూ 1,20,00,000/-
(రూపాయలు ఒక కోటి ఇరవై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
06-08-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, చిలకలూరిపేట శాఖ, 7-376/1, గాంధీపేట,ఎన్ఆర్‌టి సెంటర్, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522 616. టెలిఫోన్ నం. 08647-257444, సెల్ నం. 9398314148.


రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, చిలకలూరిపేట శాఖ,7-376/1, గాంధీపేట,ఎన్ఆర్‌టి సెంటర్, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522616. వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 08647-257444, సెల్ నం. 9398314148. లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆస్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును [illegible] జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి ఖర్చుల కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏమేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.
ప్రదేశం : కుంబకోణం, తేది : 11.07.2025 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN-L65110TN1904PLC001287. టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

నేటి నుంచి కార్మెల్ మాత మహోత్సవాలు

● మూడు రోజులపాటు ఘనంగా నిర్వహణ ● అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం: ఫాతిమా మర్రెడ్డి

ఫిరంగిపురం, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రా రోమ్‌గా పిలవబడుతున్న ఫిరంగిపురంలో సోమవారం నుంచి కార్మెల్ మాత ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. వరుసగా మూడు రోజుల పాటు మంగళ, బుధవారాల్లో జరగనున్న ప్రతిష్ఠాత్మక ఉత్సవాలకు వందలాది మంది భక్తులు తరలి రానున్నారు. గ్రామంలోని కొండపై 1891లో వేంచేసిన కార్మెల్ మాతను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తుంటారు. జీసెస్ తల్లి మరియమ్మకు మరో పేరే కార్మెల్ మాత. క్రీస్తు పూర్వం 857లో అహాబు రాజు పాలనలో పాలస్తీన దేశంలో అనావృష్టి వల్ల కరువు సంభవించింది. దీనిపై ఏలియా అనే దీర్ఘదర్శి కార్మెల్ పర్వత గుహలో ప్రార్థించగా.. ఆకాశంలో కారు మేఘాలు కమ్మి కుంభ వృష్టిగా వర్షం పడింది. దీంతో పంటలు సమృద్ధిగా ఫలించి కరవు తొలగింది. కావున కార్మెల్ పర్వతం ప్రశాంతతకు, పవిత్రతకు నిలయంగా మారింది. ఫిరంగిపురంలోని కార్మెల్ మాత కొండ కూడా అంతే ప్రసిద్ధి చెందింది. దీంతో 1001 మెట్లు ఉన్న ఈ ఎత్తయిన కొండను భక్తులు అవలీలగా ఎక్కుతుంటారు. లండన్ మిల్‌హిల్‌కు చెందిన ఫాదర్ థియోడర్ డిక్మన్ 1891లో కార్మెల్ మాత దేవాలయాన్ని కొండ మీద నిర్మింపజేశారు. 1922లో పర్మన్ స్వామి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. 1980లో ఫాదర్ డీసీఎల్ పూదోట ఇన్నయ్య యాత్రికుల కోసం వసతి గృహం, మెట్ల బాట వెంట విద్యుత్ సదుపాయం, ప్రదర్శనశాల, నీటి ట్యాంక్‌లను ఏర్పాటు చేశారు. అలాగే కొండ మెట్ల వెంబడి 14 స్థలాలను ఏర్పాటు చేశారు. 1933లో మరియదళం, సొడాలిటీ సభ ఏర్పాటైంది. భక్తులు తమ మొక్కులను తీర్చుకొని.. వారి గ్రామాలకు చేరేలోగా వర్షాలు పడి విత్తనాలు వేసుకొని వ్యవసాయాన్ని ప్రారంభించే ఆనవాయితీ ఉంది.



ఫిరంగిపురంలో కొండపై కార్మెల్ మాత దేవాలయం

వీటితో పాటు గ్రామంలోని ప్రధాన కూడళ్లలో కార్మెల్ మాత, మరియ మాత, సృష్టికర్త మాత, జీసెస్‌ల మందిరాలు అనేకం వెలిశాయి. వీటి నిర్మాణాల వల్ల గ్రామం ఆధ్యాత్మికతతో విరాజిల్లుతోంది.

పండగకు అన్ని ఏర్పాట్లు చేశాం : ఫాతిమా మర్రెడ్డి, చర్చి ఫాదర్

రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చే గురువులు, కన్యా స్త్రీలు, భక్తులకు బస, తాగు నీటి సౌకర్యం కల్పించామని బాల ఏసు చర్చి ఫాదర్ మాలపాటి ఫాతిమా మర్రెడ్డి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా..పోలీసు శాఖతో సంప్రదించి అదనపు బలగాలను రప్పిస్తున్నట్లు వెల్లడించారు. పండగ కరపత్రాలు, వాల్ పోస్టర్లు అన్ని చర్చిలకు పంపామన్నారు. భక్తులకు రెండు రోజుల పాటు అన్నదానం కూడా చేస్తున్నామని ఆయన తెలిపారు.

తొలి అడుగులో ఎమ్మెల్యే బూర్లకు నిరసన సెగ

● అన్నవరంలో కార్యకర్తల బాహాబాహి ● పాలపర్రులో వాటర్ ప్లాంట్‌పై రభస

పెదనందిపాడు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుకు పెదనందిపాడు మండలంలో తెలుగు తమ్ముల్ల నుంచి నిరసన సెగ తగిలింది. పార్టీలో సముచిత స్థానం కల్పించడం లేదంటూ ఓ వర్గం, పార్టీలో కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని మరో వర్గం ఎమ్మెల్యే ఎదుట బాహాబాహీకి దిగారు. డ్వాక్రా మహిళలు సైతం ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతికి పాల్పడుతున్న వీవోఏను తొలగించాలని ఎమ్మెల్యే కార్యాలయం, పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా అతీగతి లేదంటూ మండిపడ్డారు. ఈ విధంగా ఎమ్మెల్యే బూర్ల అడుగు పెట్టిన ప్రతి గ్రామంలోనూ ఆయనకు నిరసనలతో పాటు సమస్యలు ఆయనను చుట్టుముట్టాయి. కార్యకర్తలకు న్యాయం చేస్తానని, సమస్యలు చూసి భయపడే వ్యక్తిని కాదని.. సమస్యలను ఈ విధంగా రోడ్డెక్కించడం మంచిది కాదని, కూర్చుని పరిష్కరించుకోవచ్చంటూ ఎమ్మెల్యే రామాంజనేయులు కార్య కర్తలకు సర్ది చెప్పుకుంటూ వచ్చారు. అన్నవరంలో అడుగు పెట్టిన ఎమ్మెల్యేపై.. ఎప్పటి నుంచో పార్టీలో పనిచేస్తున్న తమకు న్యాయం చేయడం లేదని, కొత్తగా వచ్చిన వారిని అందలం ఎక్కిస్తున్నారని, కార్యాలయానికి వచ్చినా విలువ ఉండటం లేదంటూ కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న పలు కమిటీల్లో కూడా సీనియర్లకు ప్రాధాన్యం ఇవ్వడం లేదంటూ వాపోయారు. అలాగే పాలపర్రులో అవినీతికి పాల్పడుతున్న వీవోఏను తొలగించాలని డ్వాక్రా మహిళలు ఎమ్మెల్యేను చుట్టుముట్టారు. సీపీఎం, పలు పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు. గ్రామంలో వైసీపీ నాయకుడు నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్ వద్దకు వెళ్లి.. దానిని టీడీపీ వారికి అప్పగించే యత్నం చేశారు. అయితే నిర్వాహ కుడు పంచాయతీ అనుమతితో ఆరేళ్లుగా ప్లాంటు నిర్వహిస్తున్నానని, అవసరమైతే పంచాయతీకి అప్పగిస్తానని తెగేసి చెప్పడంతో.. ఎమ్మెల్యే ఆగ్రహించారు. నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి, వెంటనే వాటర్ ప్లాంట్‌ను స్వాధీనపరుచుకోవాలని అధికారులను ఆదేశించారు.



పథకాలు అందడం లేదంటూ ఎమ్మెల్యేకు వివరిస్తున్న గ్రామస్తులు

తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా ఎన్టీఆర్

● ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

నకరికల్లు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): తెలుగు ప్రజల హృదయాల్లో ఎన్టీ రామారావు చిరస్థాయిగా నిలిచి పోతారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి నకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్‌తో కలసి టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం సభలో కన్నా మాట్లాడుతూ టీడీపీని స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారంలోకి తెచ్చి రాజకీయాల్లో ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారన్నారు. సినీ రంగంలోనే కాక రాజకీయ రంగంలోనూ ఎన్టీఆర్ యుగ పురుషుడిగా నిలిచారన్నారు. ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు టీడీపీని, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడుపుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో రాక్షస పాలనను అధికారానికి దూరం చేసిన ప్రజలకు కన్నా కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ వందేళ్లయినా ప్రజల్లో ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగోతు శౌరయ్య, దరువూరి నాగేశ్వరరావు, వేల్పుల ఆవుల రాజు, క్రాపా హరికృష్ణ, షేక్ అలీ బాషా, శ్రీను, మానం వెంకటేశ్వర్లు, అంకాళ్ళ ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➡ గుంటూరు సిటీలోని ప్రముఖ కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు 10th పాస్, 50 సం॥పై వయస్సు వారు కావలెను. సంప్ర॥ 99899 09698. AJG-239520

➡ గుంటూరులోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు 20 సంవత్సరాల లోపు వయస్సు గల ఆఫీస్ బాయ్, 30 సంవత్సరాల లోపు వయస్సు గల కార్ డ్రైవర్ మరియు పని మనిషి కావలెను. సంప్ర॥ 9703777458. AJG-238774

➡ ఏరీస్ ఆగ్రో లిమిటెడ్, ముంబాయి (CMPL Area) లో పని చేయుటకు మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, జూనియర్ ఎక్స్‌టెన్షన్ ట్రైనీ కావలెను (experience / fresher) అర్హత : ఏదైనా డిగ్రీ మరియు వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. Interview : గుంటూరు ఆఫీసు. Ph : 9248724777, 9963111817. SJAA-147

ఉచిత జాబ్ ట్రైనింగ్

➡ తెనాలిలోని ప్రైవేట్ విద్యా సంస్థలో 3 నెలలు ఉచిత హాస్టల్ వసతి, జాబ్ ట్రైనింగ్ ఇచ్చి జాబ్ ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. అర్హత : 10th పాస్ ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి సెల్ నెం : 9290769284, 9701399994 AJG-239366

రియల్ ఎస్టేట్

➡ గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లతీష్ గౌడ్. Ph : 9848986831. SJAA-142

PLOT FOR SALE

➡ పేరేచర్ల NH-167AGకు ఆనుకొని ORR మరియు అనంతపురం Ex.Hyway అతి సమీపంలో NRI Engineering College ప్రక్కన Spot Registion Plots కలవు. Call : 9490193255. RK-644

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➡ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999 AJB-209455

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 91103 23914
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 97048 67908
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు
ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

విజయవంతమైన 4వ వారం
చూసిన కథలే చూసి విసుగెత్తిన మీకు ఇది ఒక సరికొత్త కథ



కీర్తన ఎ/సి - గుంటూరు

వి.ప్లాటినో ఎ/సి - గుంటూరు	గీతామల్టిప్లెక్స్ - నరసరావుపేట
మైత్రి ఎ/సి - గుంటూరు	ఈశ్వర్‌సాయి - సత్తెనపల్లి
సినీప్రైమ్ ఎ/సి - గుంటూరు	శ్రీనివాస ఎ/సి - మాచర్ల
JLE సినిమా - గుంటూరు	అరుణ ఎ/సి - వినుకొండ
గోరంట్ల కాంప్లెక్స్ - ఒంగోలు	శ్రీవెంకటేశ్వర - టంగుటూరు
ఆషా థియేటర్ - తెనాలి	K3K కాంప్లెక్స్ - చీమకుర్తి
మోహన్ ఎ/సి - చీరాల	శ్రీవెంకటేశ్వర - మంగళగిరి
కె.ఆర్. కాంప్లెక్స్ - చిలకలూరిపేట	అశ్వని ఎ/సి - పిడుగురాళ్ళ
ఈశ్వర్ మహల్ - నరసరావుపేట	బసవేశ్వర ఎ/సి - రేపల్లె

గుంటూరు జిల్లా: శ్రీ వెంగమాంబ సినిమాస్ సెల్: 9097519999

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం. 1) శ్రీ కొత్తమసు ఓంకార్ నాథ్, తండ్రి కె. గంగాధర రావు, నం.14-29-21, భూషనమ్ వీధి, మొర్రిస్‌పేట్, తెనాలి, గుంటూరు-522201. నం.2) శ్రీమతి రాణీ కొత్తమసు, భర్త కె. ఓంకార్ నాథ్, నం.14-29-41, మొర్రిస్‌పేట్, తెనాలి, గుంటూరు-522201.నం.3) శ్రీ గంగాధర రావు కొత్తమసు,తండ్రి సీతారామయ్య., నం.14-30-20, భూషనమ్ వీధి, మొర్రిస్‌పేట్, తెనాలి, గుంటూరు-522201 మరియు శ్రీ గంగాధర రావు కొత్తమసు,తండ్రి సీతారామయ్య., నం.14-29-21, భూషనమ్ వీధి, మొర్రిస్‌పేట్, తెనాలి, గుంటూరు-522201 వారి నుండి 29.11.2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 28.11.2024 నాటికి రూ.32,09,318/- (రూపాయలు ముప్పై రెండు లక్షల తొమ్మిది వేల మూడు వందల పద్దెనిమిది మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు
(శ్రీ కొత్తమసు ఓంకార్ నాథ్, తండ్రి కె. గంగాధర రావు &
శ్రీ గంగాధర రావు కొత్తమసు,తండ్రి సీతారామయ్యకు చెందిన ఆస్తి)
ఐటం నం.1: గుంటూరు జిల్లా, తెనాలి జిల్లా రిజిస్ట్రేషన్, తెనాలి మునిసిపల్ టౌన్ సర్వే, సాలిపేట్, ఆంధ్ర రత్న రోడ్, 7వ వార్డు, 5వ బ్లాక్, టి.ఎస్ నం.176/5, 9 గల విస్తీర్ణం 35 చ.గ.లకు సమానమగు 29-26చ.మీ.లు.డి.నం.18-12-9,స్థలం యొక్క అవిభాజ్యవాటాతో పేర్కొనబడిన మొత్తం విస్తీర్ణం : 703-22 చ.గ.లు. సరిహద్దులు : తూర్పు: కాకుమాను నళిని & ఇతరుల ఆస్తి-74 ఇంచులు-03 అ.లు, దక్షిణం: రోడ్డు వెడల్పుకు వదిలివేయబడిన స్థలం ఆంధ్ర రత్న రోడ్డుగా పిలువబడే మునిసిపల్ రోడ్ ఈ ఆస్తి-83 ఇంచులు-00 అ.లు, పశ్చిమం: పువ్వాడ లక్ష్మీ నాగేంద్రమ్మ మాజేటి వెంకట సుబ్బారావు స్థలం-79 ఇంచులు-03 అ.లు, ఉత్తరం: అడిగొప్పుల గోపాలరావు, జంగం అదం ఇల్లుగోడ-87 ఇంచులు-06 అ.లు.
ఐటం నం.2: మొదటి ఐటం వగైరాల మొత్తం అసెస్‌మెంట్ హక్కులతో స్టిల్ట్ అంతస్తులోని 100 చ.అడుగుల కార్ పార్కింగ్ మరియు కామన్ ఏరియా 128 చ.అ.ల సెమీ ఫినిష్డ్ అపార్ట్‌మెంట్ ప్లింత్ ఏరియా 728 చ.అ.లు లోని "సింధు ప్రైడ్" మూడోవ అంతస్తులోని ఫ్లాట్ నం.302 ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: సింధు ప్రైడ్ అపార్ట్‌మెంట్‌కు చెందిన ఖాళీ స్థలం, దక్షిణం: సింధు ప్రైడ్ అపార్ట్‌మెంట్‌కు చెందిన లిఫ్ట్ మరియు ఖాళీ స్థలం. పశ్చిమం: సింధు ప్రైడ్ అపార్ట్‌మెంట్‌కు చెందిన కామన్ కారిడార్ ఉత్తరం:సింధు ప్రైడ్ అపార్ట్‌మెంట్‌కు చెందిన ఖాళీ స్థలం.

రిజర్వు ధర: రూ. 25,00,000/-
(రూపాయలు ఇరవై ఐదు లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
05-08-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, తెనాలి శాఖ, కెవిఎస్ ఆర్కేడ్, 22-7-61, మోటుపల్లి వారి స్ట్రీట్, కొత్తపేట్, తెనాలి, గుంటూరు-522201, టెలిఫోన్ నం.: 08644-232216, సెల్ నం.9347641960

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, తెనాలి శాఖ, కెవిఎస్ ఆర్కేడ్, 22-7-61, [illegible]
అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN- L65110TN1904PLC001287. టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర: 99854 11213 99854 11225 99854 01877 99854 04047 99854 01614

నగరంలో వేగంగా అభివృద్ధి పనులు

● మేయర్ కోవెలమూడి రవీంద్ర

గుంటూరు కార్పొరేషన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): కూటమి అధికారంలోకి వచ్చాక నగరంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 42వ డివిజన్లో రూ.53 లక్షలతో నవభారత్‌నగర్ నందు సీసీ డ్రైన్లు నిర్మించుటకు ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి కోవెలమూడి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యేలు పలు అభివృద్ధి పనులు చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. వార్డుల వారీగా మౌలిక వసతుల కల్పనలో స్థానిక ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకొని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గుంటూరు నగరంతో పాటు నగరంలో విలీన గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా ప్రాధాన్య క్రమంలో నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సహకారంతో గుంటూరు నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరామ ప్రసాద్, ఈరంటి వరప్రసాద్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యే మాధవి తదితరులు


విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న కేఎస్ లక్ష్మణరావు

ప్రతిభకు ప్రోత్సాహం అవసరం

● మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

గుంటూరు(తూర్పు), జూలై 13(ఆంధ్రజ్యోతి): చదువు, క్రీడలు, ఇతర రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపే వారికి ప్రోత్సాహం అవసరమని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక బ్రాడీపేట సీపీఎం కార్యాలయంలో ఆదివారం స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్ (సన్) ఆధ్వర్యంలో పేద, ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి యువకులు కలిసి ఈ సంస్థను నెలకొల్పి 12ఏళ్లుగా విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేయడం అభినందనీయమన్నారు. సంస్థ చేపడుతున్న సామాజిక సేవలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హిందూ కళాశాల కరస్పాండెంట్ రామకృష్ణమూర్తి, వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వరరావు, సన్ సంస్థ సభ్యుడు యశ్వంత్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంటూరులోనే కేరళ పంచకర్మ ఆయుర్వేద చికిత్సలు

● పంచకర్మ స్పెషలిస్ట్ కొండా వెంకటేశ్వర్లు వెల్లడి

గుంటూరు మెడికల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఆయుర్వేద పంచకర్మ వైద్యసేవల కోసం కేరళ వెళ్లాల్సిన అవసరం లేదని, గుంటూరులోనే కేరళ కొట్టక్కల్ ఆర్య వైద్యశాల వారి అనుబంధ సంస్థ శ్రీవెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ ద్వారా పంచకర్మ వైద్యసేవలు అందిస్తున్నట్లు శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ వైద్యశాల చైర్మన్, పంచకర్మ చికిత్సల ప్రధాన వైద్యుడు డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం వెనిగండ్లలోని బొడ్రాయి సెం టర్లో శ్రీవెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. వైద్యశిబిరంలో డాక్టర్ రాహుల్ చంద్ర, డాక్టర్ మోనిక, డాక్టర్ భావన తదితరులు రోగులకు నాడీపరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అందించారు. శిబిరంలో సుమారు 250 మంది రోగులను పరీక్షించి, రూ.1.20 లక్షల విలు వైన ఆయుర్వేదిక్ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెనిగండ్ల గ్రామ సర్పంచ్ వేల్పుల శ్రావణి, మాజీ సర్పంచ్ కొండ మడుగుల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు వేల్పుల నాగరాజు, మాకిరెడ్డి వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, సాంబిరెడ్డి, పెదకాకాని శివాలయం బోర్డ్ మెంబర్ వెంకటరావు, మల్లీశ్వరి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నాడీ పరీక్ష నిర్వహిస్తున్న డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు

దుష్ప్రభావం లేని శారీరక వైద్యమే ఫిజియోథెరపి

గుంటూరు, జూలై 13(ఆంధ్రజ్యోతి): దుష్ప్రభావాలు లేని శారీరక వైద్యమే ఫిజియో థెరపి అని సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ లక్ష్మీ లావణ్య తెలిపారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఆరోగ్యసభలో 'నొప్పుల నివారణలో ఫిజియో థెరపి పాత్ర' అన్న అంశంపై ఆమె ప్రసంగించారు. ఫిజియోథెరపి ఒక శారీరక చికిత్స మాత్రమేనని, ఇందులో ఎలాంటి మందుల ప్రమేయం ఉండదని, ఏదేని అనారోగ్యం లేదా గాయం తరువాత శరీరం తిరిగి మామూలుగా అయి రోగి తన విధులను సక్రమంగా చేసుకొనేలా చేయగలిగేది ఫిజియో థెరపి అని పేర్కొన్నారు. ఈ సభలో సంస్థ కార్య దర్శి కొండా శివరామిరెడ్డి, అనివేమా ట్రస్ట్ అధ్యక్షులు చల్లా అంజిరెడ్డి, యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్, డాక్టర్ రవీంద్ర కుమార్‌లు ప్రసంగించారు.

అలరించిన హిందీ సినీ గీతాల విభావరి

గుంటూరు(తూర్పు), జూలై 13(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీవెంకటేశ్వ ర విజ్ఞాన మందిరంలో ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్, గీతాం జలి ఆర్కెస్ట్రా వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఏ షామ్ మస్తాని- పాత హిందీ సినీ గీతాల విభావరి ప్రేక్షకులను అలరించాయి. తొలుత కార్యక్రమాన్ని మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ కార్యదర్శి రామ చంద్రరాజు తదితరులు ప్రారంభించారు. కార్యక్రమంలో అమ్మపండు, పూజ, శరణ్య, నందిని, హేమమాలిని, పాడుతా తీయగా ఫేమ్ లలితా పాల్గొని నాటి హిందీ చిత్రాల పాటలను పాడి అభిమానులను ఆకట్టుకున్నారు. కళాకారులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.



హిందీ సినీ గీతాలను ఆలపిస్తున్న గాయకులు

పెన్షనర్స్‌లో పెరిగిన సంక్షిప్త సందేశాల వినియోగం

● ఈదర వీరయ్య

గుంటూరు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్స్‌లో సంక్షిప్త సందేశాలు రాజ్యమేలుతున్నాయని పెన్షన్‌దారుల చర్చావేదిక అధ్యక్షుడు ఈదర వీరయ్య తెలిపారు. పరుగెడుతున్న ప్రపంచం వెనుక కీలక భూమిక వహిస్తున్నది సమాచార వ్యవస్తే అని, మారుతున్న కాలానికనుగుణంగా సమాచారం చేరవేసే ప్రక్రియలు కొత్త రూపు సంతరించుకుంటున్నాయన్నారు. ఒకప్పుడు సమాచారం చేరవేయాలంటే ఉత్తరం, లేదంటే టెలిఫోన్, ప్రస్తుతం ట్రెండ్ మారిందన్నారు. ప్రస్తుతం ఎస్ఎంఎస్‌ల హవా కొనసాగుతుందని, సమాచార వ్యవస్థలో సెల్‌ఫోన్ ముఖ్య భూమిక పోషిస్తుంటే, అందులో సంక్షిప్త సందేశాలది కీలక పాత్ర అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందించిన సెల్‌ఫోన్ విప్లవం ఎంతో వేగంతో సమాచారాన్ని క్షణాల్లో అందరికీ చేరవేస్తుందన్నారు. సెల్‌ఫోన్‌లు వచ్చిన తొలినాళ్ళలో అధికశాతం సంభాషణలకే ఉపయోగించేవారని, ఇప్పుడు మాటల్లేవని, అన్నీ సంక్షిప్త సమాచారాలే ఎక్కువయ్యాయన్నారు. ఆయా నెట్‌వర్క్ కంపెనీలు ప్రభుత్వానికి ఇచ్చిన లెక్కల ఆధారంగా 2015 మార్చి నాటికి కొన్ని లక్షల మంది సెల్‌ఫోన్ వినియోగదారులున్నారని తెలిపారు. ఆయా నెట్‌వర్క్ కంపెనీలు ఎస్ఎంఎస్‌ల కోసం వినియోగదారులకు ఆఫర్లు అందజేస్తున్నాయన్నారు. మొత్తంమీద ఆయా కంపెనీల ద్వారా రీచార్జిల లెక్కలను అనుసరించి వీరంతా ప్రతి నెలా కోట్ల విలువచేసే ఎస్ఎంఎస్‌లను వినియోగిస్తున్నారనేది అంచనాగా పేర్కొన్నారు. ఈ విషయంలో యువతదే అగ్రస్థానం కాగా, పలు విద్యా సంస్థలు విద్యార్థులకు, ఆయా వ్యాపార సంస్థల వినియోగదారులకు, ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులకు సమాచారాన్ని అందజేసేందుకు ఎస్ఎంఎస్‌లనే వినియోగిస్తున్నారన్నారు. జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు అన్ని ఎస్ఎంఎస్‌ల విధానాన్నే అనుసరిస్తున్నామని, ముఖ్యంగా విద్యార్థుల ప్రవేశాల నుంచి ఫీజులు చెల్లించే గడువును గుర్తుచేయటం, విద్యార్థులు గైర్హాజరును, మార్కులను తల్లిదండ్రులకు చెప్పటం, ఏవైనా సాంస్కృతిక కార్యక్రమాల సమాచారాన్ని ఎస్ఎంఎస్‌ల ద్వారా తెలియజేస్తున్నారన్నారు. రెండోది ఒక సమాచారాన్ని ఇంటర్ నెట్ ద్వారా టైప్ చేసి అందరి నెంబర్లకు పంపటం, రెండో విధానాన్ని ఎక్కువగా విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు వినియోగిస్తున్నాయి. ఇంటర్‌నెట్ కంప్యూటర్‌తో కొన్ని వెబ్‌సైట్లలోకి వెళ్లి ఎస్ఎంఎస్‌లు ఉచితంగా పంపుకొనే అవకాశం కూడా ఉందని వీరయ్య తెలిపారు.



నెలవారీ చేపట్టే సేవా కార్యక్రమాల జాబితాని విడుదల చేస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినీయల్ పాలకవర్గ సభ్యులు

నెలవారీ సేవా కార్యక్రమాల జాబితా విడుదల

గుంటూరు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మంచి లక్ష్యాలు, ఉన్నతాశయాలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినీయల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆతుకూరి వీరా అన్నారు. ఆదివారం జేకేసీ కళాశాల రోడ్డులోని ప్రాంగణంలో నూ తన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రూ.లక్ష విలువ చేసే రెండు ఎలక్ట్రానిక్ బ్యాటరీ వీల్ చైర్‌లను దివ్యాంగులకు అందజేశారు. ఈ ఏడాది చేపట్టబోయే సేవా కార్యక్రమాల జాబితాను విడుదల చేశారు. అనంతరం డాక్టర్ వీరా మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతోనే తమ క్లబ్ ఏర్పాటైందన్నారు. గత పాలకవర్గం సిమెంట్ రోడ్డు, ఉచిత వైద్య శిబిరాలు, పేదలకు సహాయ కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. తాము ఆ కార్యక్రమాలన్నింటిని కొనసాగిస్తూ త్వరలో వృద్ధాశ్రమంలో భారీ డెంటల్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సంతోష్ కుమార్ చవెరా, ట్రెజరర్ కోటా మురళీకృష్ణ, గవర్నర్ ఉదయ్ పిలాని, అన్నే రత్న ప్రభాకర్, కూనాల వెంకట భాస్కరరావు, సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామికి లక్షతులసి దళార్చన

గుంటూరు(తూర్పు), జూలై 13(ఆంధ్రజ్యోతి): స్థానిక బ్రాడీపేట, 2వ లైన్‌లో కొలువైన శ్రీగౌరీ విశ్వేశ్వర స్వామి ఆలయ శతాబ్ది మహో త్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం హోమాలు, అర్చనలు జరిగాయి. లక్ష్మీనారాయణ స్వామికి సుదర్శన, మంత్ర హోమాలు, భక్తులచే నారాయణ సూక్తములతో హోమాలు నిర్వహించారు. అనంతరం స్వామికి వైభవంగా అర్చకులు లక్ష తులసీ దళార్చన జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామికి శాంతి కల్యాణం నిర్వహిస్తున్నట్టు ఆలయ అర్చకుడు జంధ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రి తెలిపారు.


స్వామి వారికి లక్ష తులసి దళార్చన చేస్తున్న వేద పండితులు

కోట మృతి సినీ రంగానికి తీరని లోటు

గుంటూరు(తూర్పు), జూలై 13(ఆంధ్రజ్యోతి): విలక్షణ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న కోట శ్రీనివాసరావు మృతి సినీ రంగానికి తీరనిలోటని పలువురు సాహితీవేత్తలు, మేధావులు, సినీ అభిమానులు అన్నారు. ఆయన మరణంపై పలువురు సంతాపం తెలిపారు. ఆయన సినీ రంగానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కోట అకాల మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు సద్గతి లభించాలని భగవంతుని ప్రార్థించారు. బ్రాహ్మణ సేవాసమితి అధ్యక్షుడు నంది రాజు పాండురంగారావు, రంగావజ్జుల లక్ష్మీపతి, తుళ్లూరు ప్రకాష్, మాదల వెంకటకృష్ణ, పొత్తూరి మురళీ మోహన్, కేపీ శర్మ, కేవీ సాయిబాబు శర్మ, ఆదిరాజు శ్రీధర్, బీ కృష్ణప్రసాద్, వినోద్ కిరణ్, ఆర్వీ ఎల్.నరసింహారావు, సత్యనారాయణ, వాసు, శ్రీనివాసు తదితరులు కోట శ్రీనివాసరావు చిత్రపటానికి నివాళులర్పించారు.


కోట శ్రీనివాసరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్వరరాగ సుధ సభ్యులు

సమస్త మానవాళికి ఆధారం చెట్లే

● జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ

గుంటూరు మెడికల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): చెట్లని పెంచటాన్ని ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ప్రకృతి ప్రేమికుడు మంజునాథ ఆధ్వర్యంలో ఆదివారం నల్లచెరువు వాకింగ్ ట్రాక్‌లో కూటమి నాయకులు మొక్కలను నాటారు. రాగి, వేప, తులసి, ఉసిరి, నేరేడు లాంటి దేవతా వృక్షాలను సుమారు 60కి పైగా నాటారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ సమస్త జీవకోటికి ఆధారమైన మొక్కలు నాటడం మానవత్వానికి నిదర్శనమైతే, వాటిని అకారణంగా నరకడం దుర్మార్గానికి పరాకాష్ట అని తెలిపారు. ప్రకృతిపై, పర్యావరణ పరిరక్షణపై ఎంతో ప్రేమతో చెట్లను పెంచటాన్ని ఉద్యమంగా చేపట్టిన మంజునాథను ఆళ్ళ హరి ప్రత్యేకంగా అభినందించారు. టీడీపీ నగర నాయకులు శ్రీను చౌదరి మాట్లాడుతూ శారీరక రుగ్మతలకు సైతం పర్యావరణ అసంతుల్యత కారణమవుతుందన్నారు. పర్యావరణ మార్పులతో ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారన్నారు. మంజునాథ మాట్లాడుతూ ఇప్పటివరకు నగరంలో కొన్ని వందల చెట్లను నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా చూసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో బాబు, రఫీ, బషీర్ ఖాన్, సాంబశివరావు, కేదార్, కేవీ రావ్, ప్రసాద్ బాబు, అమ్మిశెట్టి నాగేశ్వరావు, ఇస్మాయిల్, వడ్డే సుబ్బారావు, మెహబూబ్ బాషా, మిరియాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు ఆషాఢం సారె

● తరలివెళ్లిన బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య సభ్యులు

గుంటూరు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): శ్రీదుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాతకు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం ఆషాఢం సారె సమర్పణ కార్యక్రమం కనులపండువగా నిర్వహించారు. గుంటూరు రూరల్ మండలం గోరంట్లకు చెందిన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్‌శర్మ నేతృత్వంలో 200 మంది బ్రాహ్మణ మహిళలు, అర్చక, పురోహిత, యువజన సభ్యులు ఇంద్రకీలాద్రికి తరలివెళ్లారు. విజయవాడ విద్యాధరపురం రావిచెట్టు సెంటర్ నుంచి మేళతాళాలతో కాలి నడకన ఇంద్రకీలాద్రికి చేరుకుని అమ్మవారికి సారె సమర్పించారు. కార్యక్రమం లో సమాఖ్య ప్రధాన కార్యదర్శి హెచ్‌కే మనోహరరావు, మహిళా సం ఘం అధ్యక్షురాలు కేకు సుమకుమారి, ప్రధాన కార్యదర్శి కే సూర్య కుమారి, కల్చరల్ సెక్రటరి గామోజీ అపర్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆషాఢమాసం సారెతో వెళుతున్న ఏపీ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య సభ్యులు

శాకంబరిదేవిగా అంకమ్మ దర్శనం

గుంటూరు, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం పురస్కరించుకొని పాతగుంటూరులోని పురాతన మైన అంకమ్మ దేవాలయంలో అమ్మవారు ఆదివారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు పానకాల స్వామి, నిర్వాహకుడు రాజశేఖర్, గరిగంటి వెంకటేశ్వర్లు, డొంకెన బలరామ్, భక్తులు హాజరయ్యారు.


శాకంబరిదేవి అలంకరణలో అంకమ్మతల్లి

శారదాకాలనీలో శ్రీమహాలక్ష్మి అమ్మవారికి..

శారదాకాలనీ 27వ లైనులోని శ్రీమహాలక్ష్మమ్మ దేవాలయంలో అమ్మ వారికి ఆదివారం మహిళలు ఆషాడం సారె సమర్పించారు. ఈ సందర్భంగా మల్లెపూలతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. కార్యక్రమంలో నిర్వహకులు రావి వెంకట రత్తయ్య, దుగ్గినేని మహా లక్ష్మయ్య, గొడుగులూరు సుబ్బారావు, వెంకటనారాయణ తదితరులున్నారు.


మల్లెపూల అలంకరణలో శ్రీమహాలక్ష్మమ్మ


శారదాకాలనీలో శ్రీమహాలక్ష్మమ్మ వారికి ఆషాఢం సారె సమర్పిస్తున్న భక్తులు

రెటినోపతిని నిర్లక్ష్యం చేయకండి

● నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ కల్పనా రెడ్డి

గుంటూరు మెడికల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మధుమేహం, అధిక రక్తపోటు గలవారు నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటికి సంబంధించిన రెటినోపతి పరీక్ష చేయించుకొని దృష్టిని కాపాడుకోవాలని డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి, నేత్ర వైద్య శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ రాచపల్లి కల్పనారెడ్డి సూచించారు. ఆదివారం బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓ భవనంలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, హైపర్ టెన్షన్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన రెటినోపతి ఉచిత పరీక్ష, వైద్య సలహా శిబిరంలో ఆమె ప్రసంగించారు. డాక్టర్ కల్పనా రెడ్డి ప్రసంగాన్ని కొనసాగిస్తూ అధిక రక్తపోటు, రక్తంలో షుగర్ శాతం అసాధారణంగా అధిక స్థాయిలలో ఉండే వారిలో కంటిలోని రెటీనాలో అనేక అసాధారణ మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. వాటిలో రెటినోపతి అత్యంత ముఖ్యమైనదన్నారు. నిర్లక్ష్యం చేస్తే శాశ్వతంగా కంటి చూపును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. తొలిదశలోనే రెటినోపతిని గుర్తించితే చాలా సులభంగా చికిత్స చేసి, దృష్టిని కాపాడవచ్చునన్నారు. సభానంతరం డాక్టర్ కల్పనారెడ్డి అధిక బీపీ, మధుమేహ బాధితులకు రెటినోపతి పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్య సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛందసేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి.ధనుంజయరెడ్డి, సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ టి.సేవకుమార్, దంత వైద్య నిపుణులు డాక్టర్ చల్లా చైతన్య, నిర్మల రాణి, సుధాకర్, వంశీకృష్ణ, అక్షమెట్రీషియన్లు ఎం.షరీన్, ఆర్.ప్రమీల, డి.వనశ్రీ మానవతా స్వచ్ఛందసేవా సంస్థ కార్యదర్శి కె.సతీష్, చావా శివాజీ ,మేకల రామారావు, ఎన్ సాంబశివరావు పాల్గొన్నారు .


ప్రసంగిస్తున్న డాక్టర్ కల్పనా రెడ్డి


పార్టీ ముఖ్యుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్

ప్రతి ఇంటికీ సుపరిపాలన చేరువకావాలి

● పార్టీ నేతలు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, జూలై 13(ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంటికీ సుపరిపాలన చేరాలని, ఈ విష యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలే వారధులని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆదివారం ఆయన పార్టీ నాయకులు, కార్య కర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలన అందించామని, దీనిపై ప్రతి ఒక్కరికీ తెలిసేలా ప్రచారం నిర్వహించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేసి న మంచిని ప్రతి గడపకు తీసుకెళ్లే బాధ్యత కేడర్ దేనని స్పష్టం చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టామని, దీని గురించి విస్తృతంగా చర్చ జరగాలని సూచించారు. తమతమ ప్రాంతాల్లో ఏ సమస్య వచ్చి నా ముందుగా నాయకుల దృష్టికి రావాలని తెలిపారు. ప్రజలు స్వయంగా తనను కలిసే ముందు నాయకుల ద్వారా తనకు సమాచారం అందాలని చెప్పారు. సూపర్ సిక్స్ హామీ లను ఇప్పటికే 80 శాతం పూర్తి చేశామని, దీని గురించి ప్రజలకు చెరువ కావాలని చెప్పా రు. తల్లికి వందనం లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని, ఇంకా ఎవరికైనా అర్హులకు అంద కపోతే వెంటనే నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే నాలుగేళ్లలో గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దే బాధ్యత అందరిపై ఉం దని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో పార్టీ వార్డు ప్రెసిడెంట్లు, డివిజన్ అధ్య క్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుపరిపాలనకు జన నీరాజనాలు

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి

● 42, 25 డివిజన్లలో తొలిఅడుగు కార్యక్రమం

గుంటూరు, జూలై 13(ఆంధ్రజ్యోతి): ప్రజల ఆకాంక్షలను నెరవేరు స్తూ సాగిన ఏడాది సుపరిపాలనకు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి చెప్పారు. నియోజవర్గంలోని 42, 25 డివిజన్లలో ఆదివారం ఆమె సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే మాధవికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ 25వ డివిజన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి డివిజన్ రూపురేఖలు మార్చామని, శానిటేషన్ సమస్యను పరిష్కరించామని, డివిజన్‌లో రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణాలు చేపట్టామని ఎమ్మెల్యే చెప్పారు.

సంక్షేమ హాస్టల్‌కు లైట్లు, ఫ్యాన్లు

నియోజకవర్గంలోని బాలికల సంక్షేమ హాస్టల్‌కు అవసరమైన ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లను ఎమ్మెల్యే మాధవి చేతుల మీదుగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్టల్‌లో సెంట్రల్ లైటింగ్ ఏర్పా టు చేయిస్తానని, ప్రహరీ నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరయ్యేలా చూస్తానని ఆమె చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీరామ్ ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, నూకవరపు బాలాజీ, యల్లావుల అశోక్, పఠాన్ అస్మతుల్లా పాల్గొన్నారు.


గజమాలతో ఎమ్మెల్యే గళ్లా మాధవికి స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

నానీలకు పట్టిన గతే అంబటికి కూడా పట్టనుంది

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి

గుంటూరు, జూలై 13(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నానీలకు పట్టిన గతే వైసీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబుకు కూడా పట్టనుందని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు హెచ్చరించారు. టీడీపీ జిల్లా కార్యా లయంలో విలేకరులతో ఆదివారం ఆయన మాట్లాడారు. 'గుడివాడ నా అడ్డా.. చంద్రబాబొ స్తాడో.. లోకేశ్ వస్తాడో దమ్ముంటే రమ్మనండి' అని పిచ్చి కూతలు కూసిన కొడాలి నాని నేడు అదే గుడివాడ పట్టణంలోకి బిక్కు బిక్కుమంటూ గుర్తు తెలియని వాహనంలో గుట్టుగా వచ్చి పోలీసుస్టేషన్లో సంతకాలు పెట్టి పోతున్న సంగతి వైసీపీ నేతలు మర్చి పోకూడదన్నారు. మంత్రి లోకేశ్‌పై నోరు పారేసుకున్న బియ్యం దొంగ పేర్ని నాని గుడి వాడలో అడుగు పెడితే దేహశుద్ధి తప్పదని తెలుసుకొని, దొడ్డి దారిలో విజయవాడలో తలదాచుకున్న సంగతి అందరికీ తెలిసిందేనన్నారు. అధికారమదంతో గతంలో నోటికొచ్చి నట్లు మాట్లాడిన అంబటి రాంబాబు లాంటి వాళ్లు ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడకపోతే బడితపూజ చేయక తప్పదని కనపర్తి హెచ్చరించారు.


కనపర్తి శ్రీనివాసరావు


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ కంట్రోలర్ హరిప్రసాదు

స్టాంపింగ్ రుసుం పెంపుదలపై అవగాహన తప్పనిసరి

గుంటూరు(తూర్పు), జూలై 13(ఆంధ్రజ్యోతి): తూనిక యంత్రాల పరిశీలన, స్టాంపింగ్‌కు సంబంధించిన రుసుంల పెంపుదలపై వ్యాపా రులు అవగాహన కలిగి ఉండాలని లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ బీవీ హరిప్రసాదు అన్నారు. స్థానిక నవభారత్‌నగర్‌లోని లీగల్ మెట్రాలజీ కార్యాలయంలో రుసుంల పెంపుదలపై వ్యాపారులకు అవ గాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ స్టాంపింగ్‌కు సంబం ధించిన రుసుంలను స్వల్పంగా పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని తెలిపారు.

అభ్యంతరాలు ఉంటే వ్యాపారులు తెలిపితే వాటిని ప్రభుత్వానికి పంపుతామని చెప్పారు. ఈ సందర్భంగా 500 కేజీల వరకు రూ.500గా ప్రభుత్వం నిర్ణయించిందని దీనిని గ్రాములు వారీగా విడదీసి రుసుంలను నిర్ణయించాలని అధికారులను వ్యాపారు లు కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కంట్రోలర్ అల్లూరయ్య, ఇన్స్పె క్టర్ సునీల్‌రాజా, రిపేర్ వర్క్ అసోసియేషన్, మ్యానుఫ్యాక్చర్స్ వ్యాపా రులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 98484 11050 99854 03281

16 నుంచి యోగా శిక్షణ శిబిరం

మంగళగిరి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): శ్రీగీతా యోగా ఆరోగ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ నుంచి ఉచిత యోగా శిక్షణ శిబిరం ప్రారంభమవుతుందని ప్రధాన యోగాచార్యులు పంచుమర్తి సత్యనారాయణ తెలిపారు. మంగళగిరి తెనాలి రోడ్డులోని మార్కండేయ పద్మశాలీయ కల్యాణ మండపంలో 15 రోజులపాటు సాగే ఈ శిబిరంలో యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, ఆహార నియమాలను బోధిస్తారన్నారు. మంగళగిరి ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మంద కృష్ణమాదిగకు ఘన సన్మానం



అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి అర్పిస్తున్న మంద కృష్ణ మాదిగ

తాడేపల్లి టౌన్, జూలై 13(ఆంధ్యజ్యోతి): పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగకు ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘన సన్మానం జరిగింది. తాడేపల్లి జాతీయ రహదారి సమీపంలో ఉన్న సీఎస్సార్ కల్యాణ మండపంలో ఆయన్ని ఘనంగా సన్మానించారు. తొలుత మంద కృష్ణ, అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు పీజీఆర్ఎస్

కాకుమాను, జూలై 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరుగుతుందని తహసీల్దార్ వెంకటస్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలని, ప్రజల నుంచి వచ్చే సమస్యల అర్జీలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

వడ్డేశ్వరం వద్ద గుర్తు తెలియని మృతదేహం

తాడేపల్లి (వడ్డేశ్వరం), జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం వద్ద ఆదివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. వడ్డేశ్వరం ఇప్పటం రహదారిలోని పొలాల వద్ద ఈ మృతదేహం ఉందని ఒంటిపై నీలం రంగు ప్యాంటు, గళ్ల చొక్కా ఉన్నాయని మరే ఇతర వివరాలు లభ్యం కాలేదని తెలిపారు. పక్కన ఒక బట్టల మూట ఉందని వయస్సు సుమారు 60 సంవత్సరాలు ఉండొచ్చని యాచకుడిగా భావిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఖాజావలి తెలిపారు.


మహిళ మిస్సింగ్‌పై కేసు

తుళ్లూరు, జూలై 13(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని నెక్కల్లు గ్రామానికి చెందిన పూజల సీతమ్మ(72) అనే మహిళ మిస్సింగ్‌పై బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ కలగయ్య ఆదివారం తెలిపారు. శనివారం ఆమె ప్రకాశం జిల్లాలో బంధువుల ఇంటికి వెళుతున్నట్టు చెప్పారు. సీతమ్మ అక్కడకు చేరుకోకపోవటంతో స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

నకిలీ డాక్యుమెంట్లతో పొలం అమ్మడంపై కేసు

తుళ్లూరు, జూలై 13(ఆంధ్రజ్యోతి) : నకిలీ డాక్యుమెంట్‌లతో పొలం అమ్మడంపై కేసు నమోదు చేసినట్టు తుళ్లూరు సీఐ కొంకా వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలపరిధిలోని వడ్డమాను గ్రామానికి చెందిన జంగా శంకర్‌రెడ్డి పూర్వీకులకు చెందిన 2.30 ఎకరాలు కందుల పురుషోత్తమ రెడ్డి అతని బంధువులు కృష్ణా జిల్లా తిరువూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పార్టీషన్ రిజిస్ట్రేషన్ చేయించారు. దాని ఆధారంగా కందుల గురవారెడ్డి, తొంటి శ్రీనివాసరావుకు అమ్మారు. బాధితుడు శంకర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కేసులో ప్రాపర్టీ పార్టీషన్ రిజిస్ట్రేషన్ చేసిన తిరువూరు సబ్‌రిజిస్ట్రార్‌పై సస్పెన్షన్ వేటు పడిందని సీఐ తెలిపారు. దీనంతటికి సూత్రధారి కృష్ణా జిల్లా ఉంగుటూరుకు చెందిన సింహాద్రి సుబ్బారావుగా గుర్తించినట్టు సమాచారం.

కంప్యూటర్ శిక్షణ ప్రగతికి సోపానం



కంప్యూటర్ శిక్షకులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కొల్లా రాజమోహన్

పెదనందిపాడు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): నేటి యువత ఏ రంగంలో రాణించాలన్నా కంప్యూటర్ జ్ఞానం తప్పనిసరి అని, కంప్యూటర్ జరిజ్ఞానమే మీ ప్రగతికి సోపానం అని డాక్టర్ కొల్లా రాజమోహన్ అన్నారు. స్థానిక కొల్లా వెంకయ్య గ్రంథాలయంలో 40 రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ ఆదివారంతో ముగిసింది. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కూడా కంప్యూటర్ శిక్షణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కంప్యూటర్ శిక్షణ ఏర్పాటు చేసి ఎంతో మంది ఉన్నతికి తోడ్పడుతున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు, మక్కెన రాణి తదితరులు పాల్గొన్నారు.

వంతెనలు లేకుండా వాగులు దాటేదెలా..?!

- నక్కవాగుకు అవతలి వైపు వేలాది ఎకరాల్లో సాగు
- వ్యవసాయ పనులకు వెళ్లాలంటే వాగు దాటాల్సిందే
- హామీలకే పరిమితమైన నాయకుల మాటలు
- ఇబ్బందులు పడుతున్న రైతులు.. కూటమి పైనే ఆశలు



అన్నపర్రు వద్ద రహదారి నిర్మించుకుంటున్న రైతులు

పెదనందిపాడు, జూలై 13(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అన్నపర్రు, పెదనందిపాడు నక్కవాగులపై వంతెన నిర్మాణాలు ఆ ప్రాంత ప్రజలకు తీరని కలగానే మిగులుతోంది. వర్షాకాలంలో భారీగా వరదలు వచ్చిన సమయంలో వ్యవసాయ పనులకు వంతెన లేకపోవడంతో రైతుల ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. నక్క వాగుపై వంతెనలు నిర్మిస్తామని ఎన్నికల ముందు నాయకులు ఇచ్చిన మాటలు కేవలం హామీలకే పరిమితమయ్యాయి. నక్కవాగు అవతలి పైపున వేలాది ఎకరాలు పంట సాగు చేస్తూ ఉంటారు. దుక్కులు దున్నే సమయంలో వాగులో ట్రాక్టర్లు, వాహనాలు వెళ్లేందుకు రైతులు సొంత నిధులతో కాలిబాటగా రెండు తూములు ఏర్పాటు చేసుకుని, దానిపై మట్టి తోలుకొని బాటను ఏర్పాటు చేసుకుంటారు. వర్షాకాలంలో ఏర్పాటు చేసుకున్న బాట కాస్తా కొట్టుకుపోతుంది. ప్రతి ఏటా ఇలా తాత్కాలిక వంతెన ఏర్పాటు చేయడం వర్షానికి కొట్టుకుపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు. అన్నపర్రు వద్ద వాగు దాటి వ్యవసాయ పనులకు వెళ్లాల్సి ఉంది. అలా కాకుండా వెళ్లాలంటే నాలుగైదు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు దశాబ్దాలుగా ఈ ప్రాంత సమస్యపై ఎన్నికల సమయంలో వచ్చిన నాయకులకు, పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందించినా ఆచరణ దాల్చలేదు. అది కేవలం మాటలు, హామీలకే పరిమితమైంది. పొలం పనులకు వెళ్లేందుకు వాగుదాటుతున్న సమయంలో 2019లో ప్రమాదవశాత్తు షేక్ సిద్దిక్, 2024లో అన్నపర్తి సుబ్బాయమ్మలు జారిపడి మృతిచెందిన ఘటనలు ఉన్నాయి. ఎన్ని ప్రభుత్వాలు మారినా వంతెన నిర్మాణాలు చేపట్టడం లేదని దీంతో పొలాలకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రైతులు, పశు కాపరులు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి అని తెలిసినప్పటికీ వాగు దాటి వెళ్లి మరీ పనులు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం రైతులకు అత్యధిక ప్రాధాన్యం కల్పించి నిధులు కేటాయిస్తున్నారు. ఈ మేరకైన వాగులపై వంతెన నిర్మాణం చేపడతారేమోనని రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. దశాబ్ద కాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపించాలని ఆయా ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.



పెదనందిపాడు వద్ద నక్కవాగు అవతలికి వెళ్లేందుకు ఏర్పాటు చేసుకున్న కాలిబాట



అన్నపర్రు వద్ద వాగులో దిగి వస్తున్న రైతు

వాగు దాటాలంటే నరకమే

- దేవరకొండ జనార్దన్‌రెడ్డి, రైతు కూలీ



వంతెన నిర్మాణం లేకపోవడం వల్ల వాగు దాటి వెళ్లాలంటే నరకమే కనపడుతుంది. తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పొలం పనులకు వెళ్లాల్సి వస్తుంది. దాటే సమయంలో ప్రాణాలు పోయిన సంఘటనలు ఉన్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వంతెన నిర్మాణం చేపట్టి ఆదుకోవాలి.

ప్రపంచ జ్ఞానిగా పేరొందిన డాక్టర్ అంబేడ్కర్

● దళిత ఓపెన్ యూనివర్సిటీ వీసీ కృపాచారి



దళిత ఓపెన్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న వీసీ కృపాచారి

ఫిరంగిపురం, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ జ్ఞానిగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరొందారని దళిత ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి అన్నారు. ఆదివారం ఫిరంగిపురంలోని దళిత ఓపెన్ యూనివర్సిటీ 39వ స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ సూత్రాలు, మౌళిక అంశాలు, హక్కులు, విధుల ద్వారా దేశం ముందుకు దూసుకెళుతుందన్నారు. కనుకనే అంబేడ్కర్ ఆదర్శనీయుడిగా నిలిచారన్నారు. యూనివర్సిటీ ద్వారా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి విద్య, ఆత్మగౌరవం, చైతన్యం కోసం కృషి చేసిన మేధావులు, కవులు, రచయితలు, సామాజిక సేవాతత్పరులను సన్మానించి ప్రోత్సహిస్తుందన్నారు. యూనివర్సిటీ చైర్‌పర్సన్ ఎం స్వర్ణలతదేవి మాట్లాడుతూ విద్య, శాంతి, సహజీవనం అనే సిద్ధాంతంతో పుల్లగూర రంజన్‌బాబు కార్డ్స్ సంస్థను స్థాపించి అనేక మంది దళి తులకు, గిరిజనులకు విద్యా అవకాశాలు కల్పించారన్నారు. వీటిని విస్తృతం చేసేందుకే దళిత ఓపెన్ యూనివర్శిటీని 1986లో స్థాపించారన్నారు. రంజన్‌బాబు జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. కే మణిసింగ్, సీహెచ్ విక్టర్ మోజెస్, డీ రమేష్, ఆదూరి వెంకటరత్నం, ఆర్ దేవీలను అంబేద్కర్ జాతీయ అవార్డులు ఇచ్చి ఘనంగా సన్మానించారు. అంబేద్కర్, రంజన్‌బాబు, దీనమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్డ్స్ ప్రెసిడెంట్ డీ రజిని, కార్డ్స్ చైర్మన్ ఫ్రాంక్ విశ్వనాథ్, కార్డ్స్ డైరెక్టర్ కే మేరీ, డిప్యూటీ డైరెక్టర్ టీ అమరనాథ్, ఆర్‌సీజేసీ ప్రిన్సిపాల్ ఎండీ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



శిబిరంలో పాల్గొన్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

మంగళగిరి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె ప్రారంభించారు. ఎంటీఎంసీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని సీఐటీయూ నేతలు చెంగయ్య, బాలాజీ, వీసం జవహర్‌లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కార్మికులు సమ్మెలోకి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్మికులకు జీవో నెం.36 ప్రకారం వేతనాలు పెంచి చెల్లించాలని, గత ప్రభుత్వంలోని సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని, షరతుల్లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు పల్లె కృష్ణ, ఎం శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, వీ శ్రీనివాసరావు, కే సాంబశివరావు, ఎస్ నాగరాజు, పీ రాము, కేదార్‌నాథ్, ఇంతియాజ్, మేకల డేవిడ్‌రాజు, సీహెచ్ మరియదాసు, షేక్ సుభానీ, బీ నాగరాజు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్య ఘర్ యోజనను వినియోగించుకోవాలి

● ఎంపీడీవో సమతావాణి

తాడికొండ, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనలో భాగంగా గృహ విద్యుత్ వినియోగదారులకు పీఎం సూర్యఘర్ యోజన ఒక గొప్ప అవకాశం అని ప్రతి గృహ వినియోగదారుడు సద్వినియోగించుకోవాలని ఎంపీడీవో కే సమతావాణి ఒక ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ నాణ్యమైన, నమ్మకం కలిగిన, చౌక విద్యుత్తును ప్రతి గృహ యజమాని తయారు చేసుకుని వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటిపై సోలార్ ప్యానల్స్‌ను సబ్సిడీపై ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు మండలంలోని విద్యుత్‌శాఖ అధికారులను సంప్రదించాలన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ పెదనందిపాడు కార్యవర్గం ప్రమాణ స్వీకారం

● అధ్యక్షుడిగా చిన్నం శ్రీనివాసరావు



నూతనంగా ఎన్నికైన సభ్యులతో రోటరీక్లబ్ నామినీ గవర్నర్ హరిహర ప్రసాద్

ప్రత్తిపాడు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ పెదనందిపాడు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ప్రత్తిపాడులోని రెయిన్‌బో పాఠశాలలో ఘనంగా జరిగింది. రోటరీ క్లబ్ నామినీ గవర్నర్ హరిహర ప్రసాద్, సెంటీనియల్ గవర్నర్ జాష్టి రంగారావు, అసిస్టెంట్ గవర్నర్ పోలిశెట్టి రంగయ్యల సమక్షంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. అధ్యక్షుడిగా చిన్నం శ్రీనివాసరావు, వైస్ ప్రసిడెంట్‌గా ముల్లమూడి నాగేశ్వరరావు, సెక్రటరీగా పోపూరి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా కోదండరామిరెడ్డి, ట్రెజరర్‌గా కొండూరి నాగేశ్వరరావుతో పాటు మరి కొంత మందితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్ర మంలో ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ స్టేట్ ప్రసిడెంట్ గొల్లపూడి మోహనరావు, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

షాదీఖానా అభివృద్ధి సేవా కమిటీ ఎన్నిక



షాదీఖానా అభివృద్ధి కమిటీ సభ్యులు

ప్రత్తిపాడు, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : ప్రత్తిపాడులో నూతనంగా నిర్మించబోయే షాదీఖానాకు ముస్లిం మత పెద్దలు అభివృద్ధి సేవా కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఇటీవల కేంద్ర మంత్రి పెమ్మసాని చొరవతో ప్రత్తిపాడులో రూ.45 లక్షల వ్యయంతో షాదీఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీనికి సంబంధించి అధ్యక్షుడిగా నూర్ బాషా హుస్సేన్, ఉపాధ్యక్షుడిగా పఠాన్ మస్తాన్ వలి, సెక్రటరీగా షేక్ రజాక్, జాయింట్ సెక్రటరీగా షేక్ జాని, ట్రెజరర్‌గా షేక్ మీర్జా సాహెబ్‌తో పాటు పదిహేను మందిని సభ్యులుగా ఎంచుకున్నారు. వీరితో పాటు స్థల దాత నూతలపాటి పరమేశ్వరరావు కుమారుడు నూతలపాటి త్రిలోక్‌ను గౌరవ సలహాదారుగా ఎన్నుకున్నారు.

రెండు గ్రామాల్లో భూముల రీ సర్వే

తుళ్లూరు, జూలై 13(ఆంధ్రజ్యోతి): నాన్ పూలింగ్ గ్రామాల్లో భూముల రీ సర్వే జరుగుతోంది. పెదపరిమి రెవెన్యూ 6వేల ఎకరాలు వడ్డమానులో 1940 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2400 ఎకరాలున్నట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రస్తుతం వడ్డమాను, హరిశ్చంద్రపురం గ్రామాల్లో భూముల రీసర్వే జరుగుతోంది. పెదపరిమిలో ఇంకా రీ సర్వే మొదలు పెట్టలేదు. వడ్డమాను రెవన్యూలో సర్వే నెంబరు 150 నుంచి 170 సర్వే నెంబర్లలో దాదాపు 50 ఎకరాలు పట్టా భూమిని చెరువుకింద రీసర్వేలో చేర్చుతున్నట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు భూమిగా రికార్డుల్లోకి ఎక్కితే రుణ సౌకర్యం, ఇతర రాయితీలు అందవని రైతులు అంటున్నారు. అంతేగాక ల్యాండు పూలింగ్‌లో తీసుకుంటే చెరువు అని ఉంటే ప్యాకేజీ మారే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పూర్వం నుంచి పట్టా భూములుగా ఉన్నటువంటి తమ భూములను రీసర్వేలో చెరువు భూములుగా మార్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా రెండో విడత ల్యాండు పూలింగ్‌లో ఈ మూడు గ్రామాల్లో భూములను ప్రభుత్వం తీసుకోవటానికి నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే దీనిమీద గ్రామ సభలు ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సీఆర్డీఏ కార్యాలయాలు ఏర్పాటు చేసి ల్యాండు పూలింగ్ ప్రక్రియను చేపట్టనున్నారు. రెండు రోజుల క్రితం కార్యాలయాలను ఎక్కడ పెట్టాలని మూడు గ్రామాల్లో సీఆర్డీఏ రెవెన్యూ అధికారులు పర్యటించారు.

ప్రజలకు చేరువగా కూటమి పాలన



గుండిమెడలో సుపరిపాలనలో తొలిఅడుగు సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేస్తున్న కొమ్మారెడ్డి కిరణ్

తాడేపల్లి (గుండిమెడ), జూలై 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని టీడీపీ తాడేపల్లి మాజీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి కిరణ్ అన్నారు. ఆదివారం ఎంటీ ఎంసీ పరిధిలోని గుండిమెడలో సుపరిపాలన తొలిఅడుగు కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల అమలు కీలక ప్రాజెక్టుల వివరాలు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను కిరణ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు చిగురుపాటి సుబ్బారావు అనుమోలు వీరాంజనేయ ప్రసాద్, గుండిమెడ రమేష్, నామతోటి రాంబాబు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనతో ప్రజల్లో ఆనందం

తాడికొండ(కంతేరు), జూలై 13(ఆంధ్రజ్యోతి): కూటమి సుపరిపాలనతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి జయరామయ్య తెలిపారు. ఆదివారం కంతేరులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా జయరామయ్య మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే కూటమి ధ్యేయమన్నారు. సంవత్సర కాలంలో ప్రజలకు చేసిన మంచి గురించి తెలియజేస్తు, సమస్యలను తెలుసుకుంటూ కరపత్రాలను పంపిణీ చేశారు.

17న సీపీఐ మహాసభను జయప్రదం చేయాలి

తాడేపల్లి టౌన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17వ తేదీ జరిగే తాడేపల్లి ప్రాంత సీపీఐ మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య పిలుపునిచ్చారు. ఆదివారం తాడేపల్లి సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కాశయ్య మాట్లాడుతూ కూటమి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ సమస్యలపై మహిళల నిరసన



రాస్తారోకో చేస్తున్న మహిళలు

ప్రత్తిపాడు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): చాలా కాలంగా ఉన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలంటూ ప్రత్తిపాడులోని ఒకటో వార్డుకు చెందిన మహిళలు ప్రత్తిపాడు ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగారు. తమ ప్రాంతంలో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉండటం వల్ల ఎప్పుడు పడితే అప్పుడు కరెంటు పోతుందని, దీని వల్ల రాత్రి పూట గంటల తరబడి నిద్రలేకుండా ఉండాల్సి వస్తుందని ఆరోపించారు. ఆదివారం రాత్రి ప్రత్తిపాడు ప్రధాన రహదారిలో డాబా హోటల్ సెంటర్లో సుమారు అరగంట సేపు రోడ్డుపై బైటాయించడంతో గుంటూరు పర్చూరు రహదారిలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించి పోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి మహిళలను అక్కడి పంపించారు.

ఏడాదిలో హామీలను నెరవేర్చిన ఘనత కూటమిదే

● ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

పెదనందిపాడు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమికే దక్కుతుందని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. మండలపరిధిలోని నాగభైరవవారిపాలెం, జరుగులవారిపాలెం, ఉప్పలపాడు, అన్నవరం, పాలపర్రు గ్రామాలలో ఆదివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదనందిపాడు మార్కెట్‌యార్డులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. కావాలనే ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. ప్రజల మధ్య బేధాభిప్రాయాలు ఉండటం సహజమే అని పార్టీ సిద్ధాంతాలకు లోబడి కలసి పనిచేయాలి తప్ప వ్యక్తిగత అభిప్రాయాలు ఉండరాదన్నారు. కారసాల నుంచి ప్రత్యేకంగా పైప్‌లైన్ ఏర్పాటు చేసి చెరువులను నింపి తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జంపని హనుమంతురావు, ఈదర బ్రహ్మానందం, కమ్మా వీరయ్య, రామినేని శ్రీనివాసరావు, గొల్లపూడి శ్రీనివాసరావు, బత్తిన వేణు, పెంట్యాల శ్రీదర్, రామినేని చంద్రయ్య, ప్రసాదు, సందీప్, రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆషాఢ మాసం సారె సంబరాలు



ఆషాఢం సారెతో ఆలయాలకు వెళ్తున్న మహిళలు

వట్టిచెరుకూరు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): వట్టిచెరుకూరు గ్రామంలో ఆదివారం మహిళలు గ్రామ దేవతలకు ఆషాఢ మాసం సారె సంబరాలు నిర్వహించాయి. మహిళలు బొడ్రాయి వద్దకు గ్రామ దేవతలకు ప్రీతి పాత్రమైన పిండి వంటలు, నైవేద్యాలు, చీర, సారెలు, సంప్రదాయబద్ధంగా కనకతప్పెట్లు, మేళతాళాలతో తరలివచ్చారు. ఇక్కడి నుంచి గ్రామ దేవతలుగా కొలుచుకొనే అమ్మవార్ల ఆలయాల వద్ద సమర్పిస్తూ చివరిగా ప్రధాన గ్రామ దేవతగా కొలుచుకొనే అద్దంకమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మం, వేద పండితులు కృష్ణ స్వామి శాస్త్రబద్ధంగా పూజలు చేయగా అమ్మవారికి చీర, సారె సమర్పించారు.

శాకంబరిగా శ్రీమహంకాళీ అమ్మవారు



కేఆర్ కొండూరు శాకంబరిగా శ్రీమహంకాళీ అమ్మవారు

దుగ్గిరాల, జూలై 13 (ఆంధ్రజ్యోతి): కేఆర్ కొండూరులోని శ్రీమహంకాళీ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు ఆషాఢమాసం మూడో ఆదివారం సందర్భంగా శ్రీశాకంబరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు, భక్తులు పరిసర గ్రామాల నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే ఆలయం ఎదుట బారులుతీరారు. ఆలయం ప్రాంగణాన్ని కూరగాయలతో కనువిందుగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు. ఈనెల 20వ తేదీ ఆఖరి ఆదివారం కేఆర్ కొండూరు గ్రామంలో, చిలువూరు గ్రామవాస్తవ్యులు, ప్రముఖ ఫార్మాకంపెనీ సీఈవో రంగిశెట్టిబాబు సౌజన్యంతో జరుపనున్న బోనాల ఉత్సవాల్లో భాగంగా, మహిళలు బోనాలను అమ్మవారికి సమర్పించే కార్యక్రమంలో వేలాదిగా పాల్గొనాలని ఆలయ ఈవో కోగంటి సునీల్ కుమార్, వ్యవస్థాపక ధర్మకర్త దేవాభక్తుని రంగ ప్రసాద్ కోరారు.

పాతమంగళగిరిలో గ్రామదేవత శ్రీపోలేరమ్మ..



శాకంబరీ అలంకారంలో పాతమంగళగిరి శ్రీ పోలేరమ్మ

మంగళగిరి సిటీ, జూలై 13(ఆంధ్రజ్యోతి): పాతమంగళగిరిలో ఉన్న గ్రామదేవత శ్రీపోలేరమ్మ ఆదివారం శాకంబరీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢమాసం సందర్భంగా పాతమంగళగిరి పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి సారె, పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ ఉత్సవానికి చింతకింది శ్రీనివాసరావు, లక్ష్మీ దంపతులు కైంకర్యపరులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వూట్ల పాలశ్రీనివాస్, పెద్దశ్రేష్ఠులు తిరువీధుల శివ పాపారావు, కాంద్రు అమరలింగేశ్వరరావు, మునగాల రామారావు, వూట్ల రథంగ పాణి, తుమ్మా నరసింహమూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీగంగాపార్వతీ సమేత శ్రీనాగేశ్వరస్వామి ఆలయంలో..



ప్రత్యేక అలంకారంలో అమ్మవారు

దుగ్గిరాల, జూలై 13(ఆంధ్రజ్యోతి): దుగ్గిరాలలోని శ్రీగంగాపార్వతీ సమేత శ్రీనాగేశ్వరస్వామి ఆలయంలో శ్రీగంగాపార్వతీ అమ్మవారికి మహిళలు ఆషాఢ సారెను ఆదివారం సమర్పించారు. గ్రామంలోని శ్రీసిద్ధి బుద్ధి సమేత శ్రీలక్ష్మీగణపతి ఆలయానికి చేరుకున్న మహిళలు పండ్లు, పూలు, గాజులు, నూతన వస్త్రాలు, పసుపు, కుంకుమ, మిఠాయిలు తీసుకుని మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అర్చకులకు సారెను అందించగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి సమర్పించారు. ఈవో శ్రీనివాసరావు పర్యవేక్షణలో, అర్చకుడు యుగంధర్ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

గుండిమెడ గంగానమ్మ గుడిలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకారంలో గంగానమ్మ

తాడేపల్లి (గుండిమెడ), జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఎంటీఎంసీ పరిధిలోని గుండిమెడ గంగానమ్మ గుడిలో ఆషాఢ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పాటిబండ్ల నారాయణరావు మాట్లాడుతూ మొదటివారం గంగానమ్మకి సారె, రెండో వారం కూరగాయల అలంకరణ, మూడో వారం గాజులతో అమ్మవారిని అలంకరించినట్టు తెలిపారు. వచ్చేవారం బోనాలు సమర్పించనున్నట్టు తెలిపారు

బ్రహ్మంగారి ఆలయంలో ఆషాఢం పూజలు



శాకంబరి అలంకరణలో అమ్మవారు

తాడికొండ, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం తాడికొండలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాడికొండ రావి చెట్టు సెంటర్లోని శ్రీమద్విరాట్ పోతులూరి బ్రహ్మంగారి ఆలయంలోని గౌరీదేవి అమ్మవారికి మహిళలు ఆషాఢ సారెను సమర్పించారు. గౌరీదేవి అమ్మవారిని శాకంబరిగా అలంకరించగా భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో అర్ధనారీశ్వరుడు, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227
99854 02292

ఆస్తి కోసం తండ్రీ కూతుళ్ల ఘర్షణ

తెనాలి, మారీసుపేట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): పూర్వీకుల ఆస్తి విషయమై తండ్రీకూతురు మధ్య ఏర్పడిన ఘర్షణపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. స్థానిక ఇస్లాంపేటలో షేక్ మునీర్, కరిష్మా తండ్రి కుమార్తె నివసిస్తున్నారు. ఇటీవల కరిష్మాకు వివాహం జరిగింది. అయితే గత కొంతకాలంగా తల్లి నివసిస్తున్న స్థలం విషయంలో తనకూ వాటా ఉందంటూ కుమార్తెకి తండ్రికి మధ్య వాదోపవాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఆదివారం వారి మధ్య వాగ్వివాదం జరిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఇద్దరికి గాయాలు కాగా వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందుతూ పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. ఇరువురి ఫిర్యాదులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సినీనటుడు కోట మృతికి ఏపీ మా సంతాపం

తెనాలి అర్బన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): సినీనటుడు కోట శ్రీనివాసరావు మృతికి ఏపీ మా వ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్‌రాజా సంతాపం తెలిపారు. సుల్తానాబాద్‌లోని కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నో పాత్రలు ధరించి అసమాన నటనా ప్రతిభతో ప్రేక్షకులలో చెరగని ముద్ర వేశారని చెప్పారు. ఆయన నటనా పాండిత్యాన్ని గుర్తించి ప్రభుత్వం అవార్డును ప్రకటించాలన్నారు. శివరామరెడ్డి, ఈదర వెంకటపూర్ణచంద్, సామ్రాజ్యం, రమణ, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.



తెనాలిలో అవార్డు అందుకుంటున్న కోట శ్రీనివాసరావు

విలక్షణ నటుడు కోట

● సాయి లక్కరాజు

తెనాలి అర్బన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): విలక్షణ సినీనటుడు కోట శ్రీనివాసరావు అంటూ స్వరలయ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సాయి లక్కరాజు నివాళి అర్పించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తెలుగు చిత్రసీమ ఓ గొప్ప నటుడిని కోల్పోయిందన్నారు. సినీనటుడు కోట శ్రీనివాసరావుకు తెనాలి పట్టణంతో అనుబంధం ఉందన్నారు. పట్టణానికి చెందిన స్పందన సాంస్కృతిక సంస్థ 1998లో ఆయనకు డాక్టర్ గోవిందరాజుల సుబ్బారావు స్మారక అవార్డును ప్రదానం చేసిందని, ఈ అవార్డు అందుకోవడానికి వస్తున్నానంటూ కార్యదర్శికి స్వదస్తూరితో లేఖ కూడా రాశారని తెలిపారు. అవార్డు ప్రదాన కార్యక్రమానికి సినీ గేయ రచయితలు సిరివెన్నెల సీతారామశాస్త్రి, వేటూరి సుందరరామమూర్తి, సినీ హాస్యనటుడు ఎంఎస్ నారాయణ, మిమిక్రీ ఆర్టిస్టు వేణుమాధవ్, ఎడిటర్ కృష్ణారావు, దైవజ్ఞ శర్మ కూడా హాజరయ్యారని చెప్పారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. రమణయ్య, హేమంత్ పాల్గొన్నారు.

మృతదేహంతో రహదారిపై నిరసన

కొల్లిపర, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఒక వ్యక్తి ఆత్మహత్యకు కారకుడైన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలంటూ ఆదివారం మండల పరిధిలోని దావులూరు అడ్డ రోడ్డు వద్ద దళిత సంఘాలు రాస్తారోకో నిర్వహించారు. గాయం శివారెడ్డి దుర్గాప్రసాద్‌ను కులం పేరుతో దూషించడంతో పురుగు మందు తాగి మృతి చెందాడని దుర్గాప్రసాద్ బంధువులు దళిత సంఘాలు ఆరోపిస్తూ ఆదివారం దావులూరు అడ్డరోడ్డు వద్ద ఆందోళన చేపట్టారు. కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఎస్సీ నాయకులైన మారుమూడి విక్టర్ ప్రసాద్, యండ్రపాటి ఆశోక్‌కుమార్‌తో మాట్లాడారు. శివారెడ్డిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేస్తామని పోలీసులు చెప్పడంతో దళిత సంఘ నాయకులు నిరసనను విరమించారు.

వాకర్స్ క్లబ్ సమావేశం

తెనాలి అర్బన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్‌లోని కవిరాజా పార్కులో ఆదివారం వాకర్స్ క్లబ్ సమావేశం నిర్వహించారు. డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డాక్టర్ మన్నవ సత్యనారాయణ సాహిత్య ప్రసంగం చేశారు. అడవి బాపిరాజు సాహిత్యం - జీవితం అనే అంశంపై మాట్లాడారు. సంప్రదాయాలకు కట్టుబడి రచనలు చేశారని, పలు రంగాల్లో పేరు తెచ్చుకున్నారని చెప్పారు. జైలు జీవితం గడుపుతూ హిమబిందు నవలను పూర్తి చేశారని పేర్కొన్నారు. ముత్తేవి రవీంద్రనాథ్, గుత్తా వెంకటరత్నం, కడియాల రవిబాబు, ఆనందయ్య, రంగారావు, మొవ్వా సత్యనారాయణ పాల్గొన్న సమావేశంలో అతిథిని సత్కరించారు.

దోపిడీ వ్యవస్థ మూలాలను పెకలించే కళలు ప్రదర్శించాలి

● ఆర్.రామకృష్ణ

తెనాలి అర్బన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): దోపిడీ వ్యవస్థ మూలాలను పెకలించే విధంగా కళా ప్రదర్శనలు ఇవ్వాలని ప్రజా నాట్య మండలి రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి ఆర్.రామకృష్ణ చెప్పారు. గాంధీనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిందన్నారు. శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని 28వ రాష్ట్ర మహాసభలు ఆగస్టులో ఒంగోలులో నిర్వహిస్తామన్నారు. వెయ్యి మంది కళాకారులతో ప్రదర్శనలు జరుగుతాయని, జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో కళాకారులు పాల్గొనాలన్నారు. బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ, వందలాది కళాకారులు మహాసభల్లో గళం విప్పి ఆటపాటలతో సమాజాన్ని చైతన్యవంతం చేయాలన్నారు.

స్వచ్ఛ తెనాలిగా తీర్చిదిద్దుదాం

● రూ.46 లక్షలతో డ్రెయిన్ల ఆధునికీకరణ
● వర్షాకాలంలోపు పనులు పూర్తిచేయండి
● మంత్రి నాదెండ్ల మనోహర్

తెనాలి, మారీసుపేట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): అధికారులు, ప్రజల భాగస్వామంతో పట్టణాన్ని స్వచ్ఛ తెనాలిగా తీర్చిదిద్దుకుందామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం పలు వార్డుల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మురుగు కాలువలలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారక పోవడాన్ని గమనించి అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. పారిశుధ్యం ఈ విధంగా ఉంటే ఆనారోగ్య సమస్యలు తలెత్తవా అంటూ అధికారులను ప్రశ్నించారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ పట్టణంలో రూ.46 లక్షలతో డ్రెయిన్లు, కాలువల మరమ్మతు పనులను చేపట్టామన్నారు. ఆ పనులు వర్షాకాలం లోపు పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. వర్షపునీరు పారుదలకు ఎటువంటి ఆటంకం లేకుండా పారేలా చర్యలు చేపట్టామన్నారు. స్వచ్ఛ తెనాలి సాధనకు అధికారులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.



పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి మనోహర్ తదితరులు

పేదలందరికీ అండగా ఉంటున్న రాష్ట్ర ప్రభుత్వం

● ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

పెదకాకాని, జూలై 13(ఆంధ్రజ్యోతి): పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటోందని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. ఆదివారం పెదకాకాని మండల పార్టీ కార్యాలయంలో బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పెదకాకాని గ్రామం లూథర్‌గిరి ఏరియాలో సంవత్సరం క్రితం ఇంటి ప్రహరీ పక్కనే ఆడుకుంటున్న పిల్లలపై ప్రమాదవశాత్తూ ప్రహరి కూలి బంగారు సిద్ధార్థ (12), కోలాటపు సాత్విక్ (12) ఇద్దరు చిన్నారులు అక్కడక్కడే మరణించారు. ఆ సమయంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వంపరంగా ఆదుకుంటామని ఆనాడు నరేంద్ర హామీ ఇచ్చారు. హామీలో భాగంగా ఆదివారం బంగారు సిద్దార్ధ తల్లి జ్యోతి, కోలాటపు సాత్విక్ తల్లి రత్నకుమారిలకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు చొప్పున చెక్కులను అందజేశామన్నారు. అదేవిధంగా మండలంలోని నంబూరు అంబేద్కర్‌నగర్‌కు చెందిన దాసరి జాషువా (12) హోలీ పండుగ సందర్భంగా ఒంటికి అయిన రంగులను శుభ్రం చేసుకునేందుకు కల్వలోకి దిగగా ప్రమాదవశాత్తు కాలుజారి కాల్వలో పడి మరణించాడు. నాడు ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని ఆనాడు హామీ ఇచ్చారు. ఆదివారం దాసరి జాషువా తల్లి స్వాతికి రెండు లక్ష రూపాయలు చొప్పున చెక్కును అందజేశామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

శాకంబరిగా పూజలు అందుకున్న కనకదుర్గ భవాని



శాకంబరీ మాతగా కనకదుర్గ భవాని అమ్మవారు, సామూహిక కోటి నామ కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

పొన్నూరు టౌన్, జులై 13 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలో జీబీసీ రోడ్డులోని శ్రీ కనకదుర్గ భవాని ఆలయంలో ఆషాడమాస ప్రత్యేక పూజలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి వేకువజామున పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు సమకూర్చిన వివిధ రకాల పండ్లు కూరగాయలతో అమ్మవారిని శాకాంబరి మాతగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మహిళలతో కోటి నామ కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఆషాడ మాస పూజల్లో పాలొనేందుకు పొన్నూరు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. పూజల అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

18 మందికి రాష్ట్రస్థాయి అబాకస్ ట్రోఫీలు

పొన్నూరు టౌన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో 18 మంది పొన్నూరు విద్యార్థులు ట్రోఫీలు సాధించినట్లు యూసీ అబాకస్ సంస్థ డైరెక్టర్ సాయి చందు ఆదివారం తెలిపారు. అబాకస్ పోటీలలో రాష్ట్రస్థాయిలో 2500 మంది విద్యార్థులు ఆఫ్‌లైన్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. పొన్నూరు యూసీ అబాకస్ సంస్థకు చెందిన 18 మంది విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన నిర్వహించి అవార్డులు గెలుచుకున్నట్లు చెప్పారు. ఏ కన్వెన్షన్ గుంటూరులో ఆదివారం వీవీఐటీ యూనివర్సిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డులు ప్రదాన కార్యక్రమంలో విద్యార్థులకు అవార్డులు అందించినట్లు విద్యార్థుల ట్రైనర్ అనూష చెప్పారు.



సీఎంఎస్ వసతి గృహ విద్యార్థులకు నిత్యావసరాలు అందజేస్తున్న షేర్ ది విజన్ ట్రస్ట్ నిర్వాహకులు

వసతి గృహ విద్యార్థులకు రూ.4లక్షల వస్తు సామగ్రి పంపిణీ

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), జూలై 13 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నారాకోడూరు సీఎంఎస్ వసతి గృహ విద్యార్థులకు షేర్ ది విజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.4 లక్షల విలువగల నిత్యావసర వస్తువులు, విద్యా పరికరాలను ఆదివారం అందజేశారు. నారాకోడూరు గ్రామంలోని క్రైస్తవ మిషన్ సర్వీస్ పిల్లల మందిరంలో విద్యార్థుల అవసరాలను గుర్తించి ట్రస్ట్ సభ్యులు సహాయం అందించడానికి ముందుకు వచ్చారు. 100 మంది విద్యార్థులకు సరిపడా వస్తు సామగ్రిని ఎంఈవో రాయల సుబ్బారావు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మీనారాయణ, సీఎంఎస్ మేనేజర్ కె.రమేష్, ట్రస్ట్ చైర్మన్ శ్రీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గం

మానవత స్వచ్ఛంద సంస్థ కార్యవర్గం ఎన్నిక

తెనాలి అర్బన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన మానవత స్వచ్ఛంద సంస్థ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సుల్తానాబాద్‌లో కుమార్ పంప్స్ సత్సంగ మందిరంలో రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చైర్మన్ కొలసాని రాంచంద్ అధ్యక్షతన ప్రముఖ వైద్యులు గుత్తి సుబ్రహ్మణ్యంకు జీవితకాల సాఫల్య పురస్కారం అందజేశారు. సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, సమాజం అసమానతల నివారణకు సంస్థ సభ్యులు కృషి చేయాలన్నారు. ప్రతి ఇంటి నుంచి సంస్థలో సభ్యులు చేరేలాగా చూడాలన్నారు. సమాజంలోని స్వార్థం, అసూయ, ద్వేష భావాలను తొలగించాలన్నారు. అమృతసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ కె.రామమోహనరావు సంస్థలో భాగస్వామ్యం పొందడం సంతోషంగా ఉందన్నారు. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా పి.వాసు, కార్యదర్శిగా పి.వెంకట్, ఉపాధ్యక్షుడిగా ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా సోమయ్య శాస్త్రి, కోశాధికారిగా శర్మ, సభ్యులుగా అప్పారావు, శ్రీనివాసరావు, శోభారాణి, శివరాజా, కుమారి ప్రమాణం చేశారు. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్న మౌనశ్రీ తల్లిదండ్రులను కోల్పోగా ఆమె పూర్తి చదువు బాధ్యతను కుమార్ పంప్స్ ఎండీ కొత్త సుబ్రహ్మణ్యం, రామమోహనరావులు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. కొలకలూరు హైస్కూల్‌లో చదువుతూ ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందిన లక్ష్మీరోహిణికి నూతన అధ్యక్షుడు వాసు దుస్తులు, రూ.10వేలు నగదు అందజేశారు. మొవ్వా సత్యనారాయణ, మల్లేశ్వరరావు, వెంపటి సత్యనారాయణ పాల్గొన్నారు.



అమ్మవారికి సారె సమర్పిస్తున్న భక్తులు

అమ్మవారికి ఆషాఢ మాసం సారె సమర్పణ

తెనాలి అర్బన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు ఆలయాలలో మహిళలు ఆదివారం అమ్మవారికి ఆషాఢ మాసం సారె సమర్పించారు. బుర్రిపాలెం రోడ్డులోని ఓంకారేశ్వరస్వామి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు జరిపారు. లక్ష్మీనగర్ నుంచి భక్తులు ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి పూలు, పండ్లు, నూతన వస్త్రాలు సమర్పించారు. ఈవో హరిప్రసాద్, అర్చకులు నాగకుమార్‌శర్మ, నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ శ్రీహరి

విద్యార్థులకు రూ.2.84 లక్షల నగదు బహుమతులు

తెనాలి అర్బన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ప్రతిభ చూపిన 142మంది విద్యార్థులకు రూ2.84 లక్షల నగదు బహుమతులు ఆదివారం పంపిణీ చేశారు. ముత్తింశెట్టిపాలెంలోని కల్యాణ మండపంలో పద్మశాలీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. 275మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ మురుగుడు శ్రీహరి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలన్నారు. దాతల సహకారంతో ప్రతి ఏటా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సొసైటీని అభినందించారు. స్నేహానికేతన్ ఎండీ మురళీకాంత్, ఆదినారాయణ, జొన్నాదుల నరసింహారావు, ప్రభాకరరావు, పురుషోత్తం, నరేంద్ర, భాస్కరరావు, హేమంత్, శ్రీరామ్, శేషగిరి పాల్గొన్నారు.

లైబ్రేరియన్‌కు సత్కారం

తెనాలి అర్బన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మహిళా బాలల గ్రంథాలయాన్ని లైబ్రేరియన్ అంజని సమర్థవంతంగా నిర్వహించారని సాహిత్యవేత్త ఎంవీ రఘునాథరావు చెప్పారు. కొత్తపేట గ్రంథాలయం నుంచి పెదరావూరు బదిలీ అయిన ఆమెను పాఠకులు ఆదివారం జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారని చెప్పారు. పాఠకులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచారని, నిరుద్యోగులకు అవసరమైన పోటీ పుస్తకాలు సకాలంలో తెప్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేశారని పేర్కొన్నారు. ప్రజానాట్య మండలి జిల్లా నేత బొల్లిముంత కృష్ణ, విజయలక్ష్మి, శ్రీదేవి, పద్మలత తదితరులు పాల్గొన్నారు.



లైబ్రేరియన్ అంజనిని సత్కరిస్తున్న పాఠకులు

ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేస్తాం

● ఎమ్మెల్యే నరేంద్ర కుమార్



వృద్ధులను పలకరిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పెదకాకాని, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తామని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు. ఆదివారం పెదకాకాని గ్రామం పాతూరులోని బండ్లమూడి వారిపేట, శివాలయం ఎదురు బజారు, యాదవ పాలెం ఏరియాలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామంలోని ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలను అందజేసి గ్రామంలో వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులను సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం -జనసేన - బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

● పొన్నూరు టౌన్: ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యమిస్తోందని టీడీపీ నాయకులు అంజుమన్ కమిటీ అధ్యక్షుడు మగ్బుల్‌బేగ్ అన్నారు. పొన్నూరు పట్టణంలోని 17వ వార్డులో ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. వార్డులలో పర్యటించి టీడీపీ నాయకులు ఏడాది కాలంలో చేసిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకర్ రావు, వెంకటేశ్వరరావు, కొండవీటి సుబ్రహ్మణ్యం, సాయి కొల్లి అనిల్ చౌదరి, సతీష్ గౌడ్ వంశీ, దీపక్, కొమ్మినేని మురళి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని జీడీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం మరి బాబు అన్నారు. మండల పరిధిలోని వడ్డిముక్కల గ్రామంలో ఆదివారం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



పెదకాకాని మల్లేశ్వరస్వామికి తులాభారం బహూకరిస్తున్న భక్తులు

పెదకాకాని మల్లేశ్వరస్వామికి తులాభారం బహూకరణ

పెదకాకాని, జూలై 13(ఆంధ్రజ్యోతి): పెదకాకాని మల్లేశ్వరస్వామికి భక్తులు తులాభారాన్ని బహూకరించారు. ఆదివారం ఆలయాన్ని దర్శించిన పెదకాకానికి చెందిన శివకోటి సాంబశివరావు, రోజా దంపతులు దేవస్థానానికి రూ.40,000లు విలువచేసే స్టీల్ తులాభారం (కాటా) సమర్పించినట్లు ఆలయ ఉపకమిషనర్ గోగినేని లీలాకుమార్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా లీలాకుమార్ మాట్లాడుతూ దేవస్థానంలో స్వామివారికి భక్తులు మొక్కుబడులు తీర్చుకునేందుకు తులాభారం ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం చేయించి స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేసినట్లు ఆలయ ఉప కమిషనర్ తెలిపారు.

వ్యాస మహర్షి పురస్కారాలు ప్రదానం



వ్యాస మహర్షి పురస్కారాలు అందుకున్న పొన్నూరు ఉపాధ్యాయులు

పొన్నూరు టౌన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణానికి చెందిన పలువురు ఉపాధ్యాయులకు వ్యాస మహర్షి పురస్కారాలు లభించాయి. ఆదివారం బాపట్లలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ పురస్కారాలను ఉపాధ్యాయులకు అందజేశారు. శైవ క్షేత్ర పీఠాధిపతి శివస్వామి చేతల మీదుగా ఈ పురస్కారాలను అందించారు. పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్లో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తాటి నరేష్‌కుమార్, అద్దేపల్లి కృష్ణమోహన్, తెలుగు ఉపాధ్యాయుడు బి.ఉదయ్ భాస్కర్లకు శివస్వామి చేతుల మీదుగా సత్కరించి ఈ పురస్కారాలను రోటరీ క్లబ్ నిర్వాహకులు అందించారు. ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తూ పలువురు విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్న సందర్భంగా ఈ ఉపాధ్యాయులకు వ్యాస మహర్షి పురస్కారాలను ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

స్మార్ట్ మీటర్లను ప్రతిఘటించండి

● సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు పాశం రామారావు

పెదకాకాని, జూలై 13(ఆంధ్రజ్యోతి): స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే ప్రతిఘటించాలని సీపీఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు పాశం రామారావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన పెదకాకానిలోని సుందరయ్య కాలనీలో స్మార్ట్ మీటర్ల వినియోగంపై విలేకరుల సమావేశంలో సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కరెంటు చార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్దుబాటు, ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలకు మోయలేని భారాన్ని వేస్తోందన్నారు. విద్యుత్ ఆదానీ సంస్థలకు అప్పచెప్పే ప్రయత్నంలో భాగంగా స్మార్ట్ మీటర్లను బిగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీపీఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ పెదకాకాని మండలంలోని సుందరయ్య నగర్, ఎన్టీఆర్ కాలనీ, జాన్ హస్పర్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, స్వర్ణపురి కాలనీ, వడ్డెర కాలనీ తదితర కాలనీలలో ఏళ్ల తరబడి ప్రభుత్వ స్థలాలలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని ఉంటున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, గుంటూరు చానల్ పూడికతీసి తెగిన కట్టలకు మరమ్మతులు చేయాలన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఉన్న రోడ్లు డ్రైనేజీలు వెంటనే బాగుచేయించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నంబూరు శాఖ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు పెదకాకాని శాఖ కార్యదర్శి బి.బాబురావు బురదగుంట సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



దశావతార వెంకన్న స్వామికి ఆషాడం పట్టీ తీసుకువచ్చిన ఐజీఎం వాసులు

దశావతార వెంకన్నకు ఆషాడం పట్టీ అందజేత

పెదకాకాని, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఉన్న శ్రీ దశావతార వెంకన్న స్వామి దివ్య క్షేత్రంలో ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం ఐజీఎంకు చెందిన భక్తులు ఆషాడం పట్టీని సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లింగమనేని పూర్ణభాస్కరరావు దంపతులు, భక్తులు పాల్గొన్నారు.